


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొని, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం ముమ్మరం చేయాలి. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత టీడీపీదే



## అభినందన సదస్సులో చంద్రబాబు వెల్లడి

**పేదల్ని ధనికుల్ని చేయాలన్న సంకల్పంతో ఫార్ములా - 4**

**ప్రతి పేదవాడిని ధనికుడిని చేసే బాధ్యత టీడీపీదే**

**విజన్‌తో పేదల్ని ధనవంతులుగా చేసి తీరుతాం**

**జగన్‌కి ఇచ్చిన టైం అయిపోయింది, వైసీపీ పాలనకు ఎక్స్ పైర్ డేట్ దగ్గర పడింది**

**ఎన్నికలకు 9 నెలలే సమయం, యుద్ధానికి మీరంతా సిద్ధం కావాలి**

**కౌరవ సభను గౌరవ సభగా చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**

గతంలో సమాచారం చేరవేయటం కష్టంగా ఉండేది, కానీ నేడు న ఐటీడీపీ ద్వారా ఫోన్లనో క్షణాల్లో పార్టీ కార్యక్రమ సమాచారాన్ని చేరవేస్తున్నారని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఐ - టీడీపీ అభినందన సదస్సులో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ అభినందన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీకి ప్రచార సాధకులు ఐటీడీపీ కార్యకర్తలు, సెల్ ఫోన్ ఉపయోగించి ప్రపంచాన్ని జయిస్తున్నారన్నారు. పార్టీకి కార్యకర్తలే ముఖ్యం, ప్రజలకు పార్టీకి వారధిగా పనిచేసేది కార్యకర్తలే, మహానాడులో ప్రకటించిన టీడీపీ మిని మ్యానిఫెస్టో కొన్ని గంటల్లోనే సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికి చేరింది, మన మ్యానిఫెస్టోపై ప్రజలు చర్చించుకుంటున్నారు. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1500, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామన్నారు. వైసీపీ పాలనలో నిత్యసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. టీడీపీ అధికారంలోకి రాగానే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. బాబు రావాలంటే బాబు రావాలి, యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత టీడీపీదే. సంపద సృష్టించి దాన్ని పేదలకు పంచటం తెలిసిన పార్టీ టీడీపీయే. మన రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి లేవని, టీడీపీ అధికారంలోకి రాగానే పరిశ్రమలు పెట్టుబడులు తెచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేలు భృతి, 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని అన్నారు. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తాం. మంచి నీళ్లు కోసం ఆడబిడ్డలు ఇబ్బందులు పడుతున్నారు. కుళాయి ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు ఇచ్చే బాధ్యత టీడీపీదే. దశాబ్దాల నుంచి పేదలుగా పేదలుగానే మిగిలిపోతున్నారు, పేదల్ని ధనికుల్ని చేయాలన్న సంకల్పంతో ఫార్ములా - 4 తీసుకున్నాం. (7లో)



# రాజంపేటలో జనసంద్రంగా మారిన యువగళం

**- దారిపొడవునా యువనేత జన నీరాజనాలు -**

**- సిద్ధవటంలో బహిరంగసభకు పోటెత్తిన జనం -**

**- నేడు లంకమల అడవుల గుండా బద్వేలులో ప్రవేశం -**

జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించ డమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్ర రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జనసంద్రంగా మారింది. 121వ రోజు యువగళం పాదయాత్ర చంటిగారిపల్లి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభం కాగా, దారిపొడవునా యువనేతకు మహిళలు, యువకులు, వృద్ధులు ఆత్మీయ స్వాగతం పలికారు. బాణాసంచా మోతలు, యువత కేరింతలతో పాదయాత్ర హెూరెత్తి పోయింది.దారిపొడవునా వివిధవర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. చంటిగారిపల్లె నుంచి ప్రారంభమైన పాదయాత్ర సిద్ధవటం, కమ్మపాలెం మీదుగా జంగాలపల్లె విడిది కేంద్రానికి చేరుకుంది. సిద్ధవటం ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన బహిరంగసభకు నియోజక వర్గం నలుమూలల నుంచి భారీఎత్తున ప్రజలు హాజరయ్యారు. 121వరోజు యువనేత లోకేష్ 10.1 కి.మీ. దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1539 కి.మీ. మేర పూర్తయింది. శనివారం నాడు యువగళం పాదయాత్ర లంకమల అటవీ ప్రాంతం గుండా బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

**ఆదోని డిగ్రీ కళాశాలకు ఆఘమేఘాలపై జి.ఓ.**

యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ క్షేత్రస్థాయి సమస్యలపై నిలదీస్తుండటంతో అధికారపార్టీకి ముచ్చెమటలు పడుతున్నాయి. ఆదోనిలో లోకేష్ పాదయాత్ర సందర్భంగా డిగ్రీకాలేజ లేక అక్కడి విద్యార్థులు తాము పడుతున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన లోకేష్ 21-4-2023న ఆదోనిలో జరిగిన బహిరంగసభలో అధికారంలోకి వచ్చాక ఆదోనిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తానని ప్రకటించారు. సర్కారు తీరుపై ప్రజల్లో నెలకొన్న ఆగ్రహజ్వాలలను పసిగట్టిన ప్రభుత్వం ఆదోనిలో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ 31-5-2023న ఆగమేఘాలపై జీఓ జారీచేసింది. యువగళం ప్రజల్లో చైతన్యాన్ని రగల్చడమేగాక దున్నపోతు సర్కారులో సైతం చలనం కలిగిస్తోంది అనడానికి ఈ జీఓనే ఉదాహరణ.

చైతన్యరథం

# మేం వచ్చాక నీకు కోడిగుడ్ల సన్మానం ఖాయం!



**లండన్ పారిపోయినా వదిలిపెట్టను... రాసిపెట్టుకో క్లైమోర్ మైన్లకే భయపడని ఫ్యామిలీ మాది... కోడిగుడ్డు బ్యాచ్‌కు భయపడతామా?**

పాదయాత్రకు అడ్డొస్తే బ్లూ సైకోలకు బాదుడే బాదుడు
మోసానికి మానవ రూపం ముఖ్యమంత్రి జగన్
ప్యాలెస్ లు కట్టడంలో జగన్ ను మించిపోయిన మేడా!
సిద్ధవటం బహిరంగసభలో నిప్పులుచెరిగిన నారా లోకేష్

రాజంపేట: నా మీద కోడిగుడ్డు వేయించి ఎక్కడికి పారిపోతావ్ జగన్, నువ్వు ఉండాల్సింది ఏపీలోనే గా? ఒక వేళ నువ్వు లండన్ పారిపోయినా నీకు కోడిగుడ్లతో సన్మానం ఖాయం, రాసి పెట్టుకోమంటూ యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్ధవటంలో జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ.. క్లైమోర్ మైన్లకే భయపడని ఫ్యామిలీ మాది కోడి గుడ్డు బ్యాచ్ కి భయపడతామా? ఏదో ఒక వెధవ పని చెయ్యడం దానికి ఒక కథ అల్లడం జగన్ కి అలవాటు. సెల్ఫీ ఇవ్వనందుకే కోడిగుడ్డు విసిరారు అని ఒక పోలీసు అధికారి ప్రెస్ మీట్ పెడతాడు. అయ్యా అబద్దాలు చెప్పడంలో మీరు జగన్ దగ్గర ట్రైనింగ్ తీసుకోండి. నేను ప్రతి రోజూ వెయ్యి మందికి సెల్ఫీలు ఇస్తాను, అదంతా లైవ్ లో వస్తుంది. ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారు. ఇంకో మంచి స్టోరీ ఏదైనా చెప్పండి అని ఆ పోలీసు అధికారికి నా సలహా. నా దారి రహదారి. అడ్డొస్తే అడ్రస్ లేకుండా చేస్తా, మళ్లీ చెబుతున్నా సాగనిస్తే పాదయాత్ర..అడ్డుకుంటే దండయాత్ర. భయం నా బయోడేటా లో లేదు, బ్లూ సైకోలకు బాదుడే బాదుడు.

**యువగళాన్ని అడ్డుకునేందుకు ప్యాలెస్ ప్లాన్**

యువగళం...మనగళం...ప్రజాబలం. యువగళం దెబ్బకి వైసిపి నాయకుల ప్యాంట్లు తడిసిపోతున్నాయి. కడప గడ్డ పై యువగళం గర్జన చూసి జగన్ ప్యాలస్ లో నాలుగు టీవీలు పగలగొట్టాడు. వేల కోట్లతో అభివృద్ధి చేసాం అయినా నా సొంత నా సొంత జిల్లా లో యువగళంకి అంత మంది జనం ఎందుకు వెళ్తున్నారు అని ప్యాలస్ బ్రోకర్ సజ్జలని జగన్ అడిగాడట. వెంటనే ప్యాలస్ బ్రోకర్ ఆవేశంగా ల్యాప్ టాప్ ఓపెన్ చేసి చూసాడట. ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు, ఒక్క రూపాయి విడుదల కాలేదు, అన్ని శిలాఫలకాల స్టేజ్ లోనే ఉన్నాయి. నాలుగేళ్లలో సొంత జిల్లా కి తమరు పీకింది, పొడిచింది ఏమి లేదు సార్, అందుకే యువగళానికి అంత జనం అని చెప్పాడు. అప్పుడు జగన్ ఆవేశంతో ఊగిపోయి ఎలా అయినా యువగళాన్ని అడ్డుకోవాలని కోడి గుడ్డు అటాక్ ప్లాన్ చేసాడు.

**రాజంపేట రాజసం అదిరిపోయింది.**

కలియుగ దైవం శ్రీ వారికి 33 వేల సంకీర్తనలు రాసిన అన్నమాచార్యులు జన్మించిన గొప్ప నేల. శివభక్తుడు శ్రీ భక్త కన్నప్ప జన్మించిన పుణ్య భూమి. ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం, సౌమ్యనాథస్వామి దేవాలయం ఉన్న ఆధ్యాత్మిక కేంద్రం రాజంపేట. రాజంపేట రాజసానికి గుర్తు సిద్ధవటం కోట. ఘన చరిత్ర ఉన్న రాజంపేట గడ్డ పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

**మోసానికి మానవ రూపం జగన్!**

మోసానికి మానవ రూపం జగన్. అందుకే మోసగాడు జగన్ అని పేరు పెట్టా. ఈ మధ్య జరిగిన మూడు ఘటనల గురించి మీకు చెబుతాను. మొదటిది సిపిఎస్ మోసం. ప్రతి సారి చర్చలు అంటూ నమ్మించడం ఉద్యోగుల గొంతు కొయ్యడం. 3 లక్షల మంది ఉద్యోగులు నష్టపోయేలా ఇప్పుడు మళ్లీ జిపిఎస్ అంటున్నాడు. పైగా ఇచ్చిన హామీ నుండి తప్పించుకోవడానికి జగన్ ఒక అవగాహన లేని వ్యక్తి అని ఏకంగా ప్యాలస్ బ్రోకర్ సజ్జల ఓపెన్ స్టేట్మెంట్ ఇచ్చేసాడు. నేను ఒక్కటే అడుగుతున్నా మాట తప్పను. మడమ తిప్పను అని బిల్డప్ ఇచ్చావ్ కదా సిపిఎస్ ఎప్పుడు రద్దు చేస్తావ్? రెండోవది పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలు రద్దు. ఎన్నికల ముందు ఇళ్లు కట్టించి ఇస్తా అన్నాడు. ఇప్పుడు ఇళ్లు కట్టలేదు అని సుమారు లక్ష మందికి ఇళ్ల పట్టాలు రద్దు చేసాడు. మరో 3 లక్షల మంది పట్టాలు వెనక్కి తీసుకోవడానికి స్కెచ్ వేసాడు.

**పేదలపై ఎందుకంత కక్ష జగన్?**

ఈయనకి పేదలు అంటే ఎంత కక్షో నిన్నే చూసా. ఈయన దేశంలోనే ధనిక సీఎం, ఊరికో ప్యాలస్. కానీ సొంత జిల్లా కడప లో పేదలకు సెంటు స్థలం ఎక్కడ ఇచ్చాడో తెలుసా కనీసం వెళ్ళడానికి రోడ్డు కూడా లేని కొండ మీద. మూడోవది మార్గదర్శి అంశం. మోసగాడు జగన్ ముందు తెలుసుకోవాల్సింది ఏంటి అంటే అందరి కంపెనీలు నీ కంపెనీల్లా సూట్ కేసు కంపెనీలు కాదు. అసలు మార్గదర్శి మీద ఫిర్యాదే లేదు. వీళ్లు విచారణ అంటూ హడావిడి చేస్తారు. అందులో కూడా ఎంత విచిత్రం అంటే విచారణ పూర్తి అయిన తరువాత మంగళవారం రాత్రి సిఐడి అడిషనల్ ఎస్పీ రవికుమార్ గారు మీడియా తో మాట్లాడుతూ ఎండీ శైలజా కిరణ్ గారు విచారణ కు సహకరించారు అని చెప్పారు. తాడేపల్లి ప్యాలస్ నుండి కోటింగ్ పడే సరికి స్వరం మారింది 14 గంటల్లోనే ఆయన కూడా మాట మార్చాడు విచారణ కు సహకరించలేదు అని మళ్లీ ప్రెస్ మీట్ పెట్టారు. కక్ష సాధింపు కి ఇదొక క్లాసిక్ ఎగ్జాంపుల్.

**జగన్ అండ్ అవినాష్ కిల్డ్ బాబాయ్**

మోసగాడు జగన్ సొంత బాబాయ్ ని లేపేసి బురద మా పైన వేసాడు. కడప గడ్డ పై నిలబడి అడుగుతున్నా హూ కిల్డ్ బాబాయ్...హూ కిల్డ్ బాబాయ్? బాబాయ్ ని లేపేసిన కేసులో అవినాష్ అరెస్ట్ అయ్యాడు. ఆ విషయం బయటకి రాకుండా డ్రామాలు ఆడారు. జగన్ అండ్ అవినాష్ కిల్డ్ బాబాయ్. నీ సొంత జిల్లా ప్రజలు చెబుతున్నారు అది జగనాసుర రక్త చరిత్ర అని. బాబాయ్ ఆత్మ జగన్ ని వదిలిపెట్టదు. చేసిన తప్పుకి శిక్ష అనుభవిస్తాడు. చెల్లి ఉసురు తగులుతుంది. సొంత తల్లిని, చెల్లిని రోడ్డు మీదకి గెంటేసినోడు కడప బిడ్డని అని బిల్డప్ ఇస్తున్నాడు. వర్ధంతికి కి, జయంతి కి తప్ప ఎప్పుడైనా ఉమ్మడి కడప జిల్లా గుర్తొచ్చిందా? కడప ఉక్కు ఫ్యాక్టరీ ఎం అయ్యింది? అన్నమయ్య బాధితులకు న్యాయం ఎప్పుడు చేస్తావ్? నేను సవాల్ చేస్తున్నా టిడిపి హయాంలో ఉమ్మడి కడప అభివృద్ధి, వైసిపి హయాంలో అభివృద్ధి పై చర్చకు నేను సిద్ధం నువ్వు ఎప్పుడు వస్తావో చెప్పు జగన్.

**కడపకు పట్టిన శని జగన్!**

జగన్ కడప బిడ్డ కాదు కడప కి పట్టిన శని. జగన్ కి ఒక జబ్బు ఉంది. మైథోమానియా సిండ్రోమ్(mythomania syndrome)తో జగన్ బాధపడుతున్నాడు. ఈ జబ్బు లక్షణాలు ఏంటో తెలుసా? ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు అబద్దాలు చెప్పడం ఈ జబ్బు లక్షణం. మైథోమానియా సిండ్రోమ్ వలనే జగన్ నేను పేదవాడ్ని అంటూ పదే పదే అబద్ధం చెబుతున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. మైథోమానియా సిండ్రోమ్ వలన జగన్ అబద్దాలు చెబుతూ అబద్ధంలోనే బ్రతికేస్తాడు.

**కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్!**

మోసగాడు జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. మోసగాడు జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. మోసగాడు జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. మోసగాడు జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్. (4లో)





# మేం వచ్చాక నీకు కోడిగుడ్ల సన్మానం ఖాయం!





(3పేజి తరువాయి)

పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ మోసగాడు జగన్.

**కష్టాలు చూశాను...కన్నీళ్లు తుడుస్తాను!**

యువగళం లో కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో మ్యానిఫెస్టో విడుదల చేసాం. మోసగాడు జగన్ పేదల వ్యతిరేకి అందుకే మ్యానిఫెస్టో పై విమర్శలు చేస్తున్నాడు. పేదలకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించడం ధనిక సీఎం తట్టుకోలేకపోతున్నాడు. నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల పెంపు తో బ్రతుకు భారం గా మారిన మహిళల కష్టాలు నేను చూసాను. నా అక్క చెల్లెమ్మల కన్నీళ్లు తుడిచే బాధ్యత నాది. ప్రజల కష్టాలు తెలుసుకున్నాకే చంద్రబాబునాయుడు మహానాడులో మినీ మ్యానిఫెస్టో ప్రకటించారు. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం. జగన్ మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచితే..మీ అన్న చంద్రన్న టికెట్ లేకుండా చెయ్యబోతున్నారు.

**20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తాం**

ఉద్యోగాలు ఇస్తానని యువతను చీట్ చేసాడు జగన్. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు దొరకని దిక్కుమాలిన పరిస్థితి జగన్ పాలనలో ఉంది. రైతుల బాధలు చూసాం. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది.

**బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తాం!**

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా, ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం అయినా ఉందా. నాడు-నేడు అన్ని సామాజిక వర్గాలకు సమాన గౌరవం ఇచ్చింది ఒక్క టిడిపి మాత్రమే.

**జగన్ ను మించిపోయిన మల్లిఖార్జునరెడ్డి**

2019 ఎన్నికల్లో రాజంపేట రూపురేఖలు మార్చేస్తారని మేడా మల్లిఖార్జున రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించారు. నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాలు, ప్రజలకు జరిగిన అన్యాయం తెలుసుకున్న తరువాత స్టేట్ లో ఇంత చేతగాని ఎమ్మెల్యే ఎవరూ ఉండరు అని తేలిపోయింది. అందుకే పేరు మార్చాను అయన మేడా మల్లిఖార్జున్ కాదు చేతగాని మల్లిఖార్జున్. చేతగాని మల్లిఖార్జున్ బినామీల పేరుతో వేల ఎకరాలు కొట్టేసాడు. చేతగాని మల్లిఖార్జున్, జెడ్పీ ఛైర్మన్ అమర్నాధ్ రెడ్డి లు కలిసి భారీగా భూకబ్జాలకు పాల్పడ్డారు. ప్రభుత్వ, పేదల భూములు కబ్జా చేస్తున్నారు. బాధితులు అంతా ఫిర్యాదు చెయ్యడంతో కలెక్టర్ ఆర్డీఓ పై చర్యలు తీసుకున్నారు. మరి భూములు కొట్టేసిన వారిపై చర్యలు ఉండవా? చేతగాని మల్లిఖార్జున్, జెడ్పీ ఛైర్మన్ అమర్నాథ్ రెడ్డి కలిసి రూ.15 కోట్లు జెడ్పీ సొమ్ము కాజేసారు. జగన్ ని ఆదర్శంగా తీసుకోని ఊరుకో ప్యాలస్ కట్టుకున్నారు ఈ ఇద్దరు. హైదరాబాదులో ఒక ప్యాలెస్, బెంగుళూరులో మరో ప్యాలెస్, తిరుపతిలో ఒక ప్యాలెస్, రాజంపేటలో మరో ప్యాలెస్, స్వగ్రామం చెన్నాయగారి పల్లెలో మరో ప్యాలెస్ మొత్తం ఐదు ప్యాలెస్ లను కట్టుకొని జగన్ ను మించిపోయాడు.

**యథేచ్ఛగా భూములు కబ్జాచేసిన మేడా!**

నందలూరు తన సొంత మండలమైన చెన్నాయగారి పల్లె చుట్టూ సుమారు 1000 ఎకరాల ప్రభుత్వ భూమిని తన చిన్నాన్న మేడా భాస్కర్ రెడ్డితో కలిసి కబ్జా చేసాడు చేతగాని మల్లిఖార్జున్. ఎమ్మెల్యే ని మించి జడ్పీ చైర్మన్ అమర్నాథరెడ్డి తమ స్వగ్రామమైన రాజంపేట మండలం ఆకేపాడులో మూడు స్మశానాలున్న గుట్టనే ఆక్రమించి అక్కడ మైసూర్ ప్యాలెస్ లాంటి ఇల్లును కట్టి చుట్టూ వందలాది ఎకరాలు భూకబ్జాలకు పాల్పడ్డాడు. ఒకవైపు ఎమ్మెల్యే చేతగాని మల్లిఖార్జున్ మరోవైపు జడ్పీ చైర్మన్ అమర్నాథరెడ్డి తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజంపేటను సర్వనాశనం చేశారు. నాలుగేళ్లలో మీరు ఏం సాధించారు అని చేతగాని మల్లిఖార్జున్ ని అడిగితే ఎం చెప్పాడో తెలుసా? రాజంపేటను జిల్లా కేంద్రం కాకుండా అడ్డుకోవడం, మెడికల్ కాలేజ్ రాకుండా అడ్డుకోవడం, అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చెయ్యడం, ప్రభుత్వ భూములు కబ్జా చెయ్యడం, మున్సిపాలిటీకి వంద కోట్లు తెస్తానని హామీ ఇచ్చి రూపాయి తేకపోవడం అని సమాధానం చెప్పాడట. చేతగాని మల్లిఖార్జున్ వలనే అన్నమయ్య, పింఛా డ్యాంలు కొట్టుకుపోయాయి. 38 మంది చనిపోయారు. పశువులు, వందల కొద్ది ఇళ్లు అన్ని కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. బాధితులను ఆదుకోలేని చెత్త ప్రభుత్వం ఇది.

**ఇసుక దోపిడీతో కోట్లాదిరూపాయల అవినీతి**

ఇసుకని దోచేసి టిప్పర్లలో బెంగుళూరు,చెన్నై, హైదరాబాద్ ఎక్స్ పోర్ట్ చేసి కోట్లు గడిస్తున్నాడు చేతగాని మల్లిఖార్జున్. రాజంపేటలోని ఆరు మండలాలను ఆరుగురు కుటుంబ సభ్యులకు వాటాలు వేసి పంచేసాడు చేతగాని మల్లిఖార్జున్. టి సుండుపల్లి మండలంలో ఎమ్మెల్యే తమ్ముడు ప్రభుత్వ స్థలాలైన కొండలు, గుట్టలు చదును చేసి ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నాడు. ఒక దళిత మహిళ తోటపై కన్ను వేసి మామిడి చెట్లను కూడా నరికించి, వారి కుటుంబ సభ్యులను బెదిరింటాడు. నందలూరు మండలంలో ఎమ్మెల్యే చిన్నాన్న అరాచకాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారారు. ఆఖరికి మాట వినకపోతే అధికారుల పై దాడులు, ట్రాన్స్ ఫర్లు చేయిస్తున్నాడు. సిద్ధవటం మండలంలో ఒక మహిళ ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడింది. పోలీసులు ప్రశ్నిస్తే ఎమ్మెల్యే మరదలని అని చెప్పింది. చేతగాని మల్లిఖార్జున్ అనుచరులు భూకబ్జాలు, ఇసుక దోపిడీ, దాడులు, ఆఖరికి దళితుల స్మశానాలు కూడా వదలకుండా కబ్జా చేస్తున్నారు. సుండుపల్లిలో మేడా బాబు పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే ప్రభుత్వ భూమి 6 ఎకరాలు కబ్జా చేసాడు. వీళ్ల అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎంపీటీసీ అభ్యర్థి గా పోటీ చేసిన జింకా శివ నామినేషన్ విత్ డ్రా చేసుకోకపోతే అతని ఇంట్లో లిక్కర్ బాటిల్స్ పెట్టి అరెస్ట్ చేసారు.

**రాజంపేట ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

రాజంపేటను అభివృద్ధి చేసింది టిడిపి సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, రోడ్లు అభివృద్ధి చేసింది టిడిపి. ఒంటిమిట్టను ఆంధ్రప్రదేశ్ భద్రాద్రిగా అభివృద్ధి చేసింది టిడిపి. 100 కోట్లు ఖర్చు చేసాం. ఒంటిమిట్ట చెరువుకు సోమశిల జలాలు అందించడానికి 30 కోట్లు ఖర్చు చేసాం. మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. జగన్ రాజంపేటకు అనేక హామీలు ఇచ్చారు. ఒక అసమర్థ సీఎం వలన అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 38 మంది చనిపోయారు. ఎంతో మంది ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇప్పటికీ గుడారాల్లో ఉంటున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులకు రెండు నెలల్లో ఇళ్లు కట్టిస్తా అన్నాడు. 18 నెలలు అయ్యింది, ఒక్క ఇటుక పెట్టలేదు. ప్రతి పార్లమెంట్ హెడ్ క్వార్టర్ ని జిల్లా చేస్తామని చెప్పి రాజంపేట ప్రజలను మోసం చేసాడు. రాజంపేటకు మెడికల్ కాలేజ్ ఇస్తామని మోసం చేసాడు. నందలూరు లో ఆల్విన్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తానని మోసం చేసాడు. నందులూరు లో రైల్వే లోకో షెడ్ ఓపెన్ చేయిస్తానని మోసం చేసాడు. జరికోన ప్రాజెక్ట్ నుండి సుండుపల్లి మండలానికి త్రాగు, సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చాడు. రాజంపేట నుండి వీరబల్లి, సుండుపల్లి వెళ్ళే రోడ్ల విస్తరణ చేస్తానని హామీ ఇచ్చాడు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.

**అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకుంటాం**

అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆదుకుంటుంది. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం. సోమశిల బ్యాక్ వాటర్ వలన ఇబ్బంది పడుతున్న గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తాం. రాజంపేట అండర్ బ్రిడ్జ్, రోడ్ల విస్తరణ పనులు పూర్తిచేస్తాం. ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం. మార్కెట్ యార్డ్ ని అభివృద్ధి చేస్తాం. నియోజకవర్గంలో ఉన్న చేనేత కార్మికులను ఆదుకుంటాం. పట్టు, కలర్ సబ్సిడీలు అందిస్తాం. జీఎస్టీ భారం లేకుండా చేస్తాం. మగ్గం ఉన్న చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. టిడిపి కార్యకర్తల్ని, నాయకుల్ని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరిని వదిలి పెట్టను. రాజంపేటలో ఉన్నా రష్యా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా.

ప్రత్యేకం

చైతన్యరథం

# లోకేష్‌ను కలిసిన చంటిగారిపల్లి గ్రామస్తులు

రాజంపేట నియోజకవర్గం చంటిగారిపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు నివసిస్తున్నాయి.మా గ్రామానికి మంచినీటి సదుపాయం లేదు.తాగునీరు కావాలంటే 5రోజులు ఎదురు చూడాల్సివస్తోంది.సాగునీరు సరిగా దొరక్కపోవడంతో పొలాలు బీడుగా మారాయి.మా గ్రామానికి సాగు,తాగు నీటికి బోరు ఏర్పాటు చేయాలి.గ్రామంలోని వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలి.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

**లోకేష్ స్పందిస్తూ...**

జగన్ పాలనలో గ్రామసీమలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. పంచాయతీల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా చిల్లిగవ్వ లేకుండా చేశారు. గ్రామ పంచాయతీలకు చెందిన రూ.8,600కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది.టీడిపి అధికారంలోకి రాగానే ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.గ్రామాల్లో ఎల్ ఇడి వీధిలైట్లు,



మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.పంచాయితీలకు విధులు, నిధులు కల్పించి బలోపేతం చేస్తాం.

# యువనేతను కలిసిన కమ్మపాలెం గ్రామస్తులు

రాజంపేట నియోజకవర్గం, కమ్మపాలెం, జంగాలపల్లె గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.జంగాలపల్లె ఇసుక క్వారీకి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు చేస్తున్నారు.స్థానికులు అడ్డగించినా ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉంది.మా పంచాయతీలో 20ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు టీడీపీ అధికారంలోకి వచ్చాక పట్టాలు ఇప్పించాలి.ఇసుక రవాణా చేసే వాహనాల వల్ల ఇటీవల 10 రోడ్డు ప్రమాదాలు జరిగాయి.ఈ ప్రమాదాల్లో కొంతమంది వికలాంగులయ్యారు.కమ్మపాలెం ఎస్సీ కాలనీకి పెన్నా నది నుండి నీటి సదుపాయం కల్పించాలి.మా గ్రామంలో పుష్కలంగా ఇసుక ఉన్నా స్థానికులను తీసుకోనివ్వడం లేదు.టీడీపీ అధికారంలోకి వచ్చాక భూమి, ఇసుక సమస్యను పరిష్కరించాలి.

**లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్ రెడ్డి ధనదాహం రాష్ట్రంలోని 40లక్షల మంది భవననిర్మాణ కార్మికులకు శాపంగా మారింది.గత నాలుగేళ్లలో జగన్ అండ్ కో ఇసుక ద్వారా రూ.10వేల కోట్లు దోచుకున్నారు.రాష్ట్రంలో ఎక్కడా ఒక్క రోడ్డు వేయలేదు. గుంతల్లో తట్టెడు మట్టి కూడా వేయలేదు.మన రాష్ట్రంలోని ఇసుక తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో విరివిగా దొరుకుతోంది.లక్షలాది రాష్ట్రప్రజల ప్రయోజనాలను ఫణంగా పెట్టి వైసీపీ నాయకులు ఇసుక వ్యాపారం చేస్తున్నారు.వైసిపినేతల ఇసుక కక్కుర్తివల్ల అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది చనిపోయారు.టిడిపి



అధికారంలోకి వచ్చాక అక్రమ తవ్వకాలపైఉక్కుపాదం మోపుతాం.నదీతీర ప్రాంత ప్రజలకు ఉచితంగా ఉచిత తీసుకునే అవకాశం కల్పిస్తాం.కమ్మపాలెం ఎస్సీ కాలనీకి ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీరు అందిస్తాం.వాస్తవ భూ అనుభవదారులను గుర్తించి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.














# సీఎం జగన్ అవినీతి వల్లే విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తం

- మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ -



సీఎం జగన్ మోహన్ రెడ్డి అవినీతి వల్లే విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమైందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇంచార్జి కోండ్రు మురళీమోహన్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ విమర్శించారు. ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచిందిలేదు.పట్టణాల్లో పల్లెల్లో కరెంట్ కోతలు విపరీతంగా పెరిగడమే కాకుండా పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారని అన్నారు. స్మార్ట్ మీటర్ల లో 17 వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని కోండ్రు ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో విద్యుత్ చార్జీల మోత సామాన్యుల నడ్డి విరుస్తున్నాయన్నారు.నాలుగేళ్ల పాలనలో విద్యుత్ చార్జీల పెంపు తో ప్రజలకు షాక్ లు ఇస్తూ వైసీపీ సర్కారు 50 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై భారం మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్న బటన్ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.25 వేల కోట్లకు పైగా అప్పు తీసుకొచ్చి ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని కోండ్రు డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారని కోండ్రు దుయ్యబట్టారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఛార్జీలు పూర్తిగా తగ్గిస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెంచుతూ ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచలేక పోయారన్నారు. చంద్రబాబు పాలనలో విద్యుత్ చార్జీల పెరుగుదల లేకుండా 24 గంటల కరెంట్ ఇచ్చామన్నారు. విద్యుత్ సంస్థలతో చంద్రబాబు నాయుడు కుదుర్చుకున్న ఎంఓయూలను సీఎం జగన్ మోహన్ రెడ్డి గౌరవించి ఉంటే కరెంట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉండేది కాదని కోండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుళ్లలో విద్యుత్ చార్జీలు పెంచి, ట్రూ అప్ ఛార్జీలు,బకాయిలు తదితరాల పేరుతో కోట్ల కొద్దీ భారాన్ని ప్రజలపై మోపారన్నారు. రాష్ట్ర విభజనతో ఏర్పడిన 22.5 మిలియన్ల విద్యుత్ లోటును 100 రోజుల్లో అధికమించి నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ విజనరీ చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్మి లాభాలు సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాధ్యం అయిందన్నారు.73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే చంద్రబాబు ఒక్కరే 15 వేల మెగావాట్లు ఉత్పత్తి చేశారన్నారు. దేశంలోనే మొదటిగా, ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ ను కర్నూలులో స్థాపించి ఆంధ్రప్రదేశ్ చరిత్ర లోటును అధికమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడుదేనన్నారు. సౌర,పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, 4 అల్ట్రా మెగా సోలార్ పార్కుల ఏర్పాటు చేసి, 7 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సాధించి రాయలసీమలో 13 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ వైసీపీ నిరంకుశత్వ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో ప్రజలు గద్దె దింపుతారని కోండ్రు ఎద్దేవా చేసారు.

# చంద్రబాబు లోకేషపై వైసీపీ కుట్ర

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, పాతర్ల రమేష్ -



చంద్రబాబు లోకేషలపై వైసీపీ కుట్ర చేస్తుందని పోలీసులను అడ్డుపెట్టుకొని లోకేష్ యువగళం పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆరోపించారు, శనివారం సాయంత్రం ఆయన అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు లోకేష్ లకు ఏమైనా జరిగితే వైసీపీ ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు, చంద్రబాబు జడ్ ప్లస్ వైసిపికి ఎందుకు ఇంత కడుపు మంట అని ఆయన విమర్శించారు. లోకేష్ పాదయాత్ర పై కోడిగుడ్లు దాటిపోయి పోలీసులు చేసిన వ్యాఖ్యలు ఒక బూటకమన్నారు, చంద్రబాబు లోకేష్ లకు ప్రాణహాని తలపెట్టి ఎందుకు కుట్ర జరుగుతుందన్నారు, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదు అన్నారు, చంద్రబాబు కు జెడ్ ప్లస్ పద్ధతులు తీసివేయాలని స్పీకర్ తమ్మినేని అనడం దుర్మార్గమన్నారు, చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో తో వైసిపి నేతల్లో వణుకు పుడుతుందని ఆయన అన్నారు, రాష్ట్రంలో విద్యుత్ కోతలు పెరిగాయని ఆయన విమర్శించారు, ఇప్పటికే ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పుడు స్మార్ట్ మీటర్ల పేరుతో జగన్ మరొక .సారీ బాదుడుకు సిద్ధమయ్యాడని ఆయన విమర్శించారు



















# యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత టీడీపీదే









(మొదటిపేజి తరువాయి)

పేదలకు ఫార్ములా - 4 అనేది ఒక మంత్రం . ప్రతి పేదవాడిని ధనికుడిని చేసే బాధ్యత టీడీపీదే. పేదలంటే గిట్టని వాళ్లు పార్ములా - 4 పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ నాకున్న విజన్‌తో పేదల్ని ధనవంతులుగా చేసి తీరుతాం. అది నా జీవిత ఆశయం. ఐటీడీపీ కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలన్నారు. నిన్న నంబూరులో హజ్ యాత్రకు వెళ్లే వారికి కలవడానికి ముందుగా నేను షెడ్యూల్ ఇస్తే.. నాకు అనుమతివ్వకుండా అదే షెడ్యూల్‌కి సీఎం వెళ్లారు. ఇలాంటి వ్యక్తిని ఏమనాలి? అధికారం ఉందని ఇష్టారుసారంగా వ్యవరించటం సిగ్గుచేటని ఆరోపించారు. టీడీపీ హయాంలో రూ. 140 కోట్లు కేటాయించి హజ్ హౌజ్ కి శంకుస్థాపన చేశాం. కానీ జగన్ దాన్ని నిర్వీర్యం చేశారు. హజ్ హౌస్ కట్టలేని ముఖ్యమంత్రి 3 రాజధానులు కడతారంట. టీడీపీ అధికారంలోకి రాగానే విజయవాడలో దేశంలో ఎక్కడా లేని విధంగా హజ్ హౌస్ నిర్మిస్తామన్నార్ను శంకుస్థాపనలు చేసిన వాటికి మళ్లీ శంకుస్థాపనలు చేయటం తప్ప ఈ ముఖ్యమంత్రి ఒక్క పని అయినా పూర్తి చేశారా అని ప్రశ్నించారు. బోగాపురం విమానాశ్రయం, మచిలీపట్నం పోర్ట్, కడప స్టీల్ ప్లాంట్‌కి రెండో సారి శంకుస్థాపనలు చేశారు. తప్ప ఒక్క అడుగు ముందుకు పడలేదు.

మంత్రులకు సాక్షి స్రిప్ట్ చదవటం తప్ప సబ్జెక్ట్ తెలియదు. ప్రతి రోజూ నన్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. హైదారాబాద్ కి దీటుగా అమరావతి నిర్మించాలని సంకల్పించాం. కానీ జగన్ మూడు ముక్కలాటతో ప్రజల భవిష్యత్ తో ఆటలాడుతున్నారు. అమరావతి ఎక్కడికి వెళ్లదు. టీడీపీ అధికారంలోకి రాగానే పనులు పరుగులు పెట్టిస్తాం. జగన్‌కి ఇచ్చిన టైం అయిపోయింది. వైసీపీ పాలనకు ఎక్స్ పైర్ డేట్ దగ్గర పడిందన్నారు. అక్రమ మైనింగ్ చేసేవాడు మైనింగ్ మంత్రి. సొంతూళ్లో పిల్ల కాల్వ తవ్వలేని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి. నియోజకవర్గంలో 10 ఇళ్లు కట్టలేని వాడు హౌసింగ్ మంత్రి. పెట్టుబడులు గురించి అడిగితే కోడిగుడ్డు గురించి చెప్పేవాడు పరిశ్రమల మంత్రి. జగనుకు కోర్టుల్లో అనుకూల తీర్పులు రావాలని హిందూ దేవాలయాల సొమ్ముతో యాగాలు చేసేవాడు దేవదాయ శాఖ మంత్రి. రైతు బజార్లను తాకట్టు పెట్టేవాడు ఆర్థిక శాఖ మంత్రి. పిల్లల జీవితాలు నాశనం చేసేవాడు విద్యా మంత్రి. ఇలాంటి మంత్రుల వల్ల రాష్ట్రానికి ఉపయోగం ఏంటి? మంత్రుల అసమర్థను, వైసీపీ వైఫల్యాలను ఐటీడీపీ కార్యకర్తలు ప్రజల్లో ఎండగట్టాలని ఆరోపించారు. ఎన్నికలకు 9 నెలలే సమయం ఉంది. యుద్ధానికి మీరంతా సిద్ధం కావాలి ప్రతి వ్యక్తి శక్తివంతమైన ఐటీ సాదనం కావాలి. ఐటీడీపీ కార్యకర్తలకు ఉపాధి కల్పిస్తాం. కంపెనీలతో మాట్లాడి వర్క్ ఫ్రం హెూం. లేదా ఆఫీసుల్లో ఉద్యోగాలు కల్పిస్తామని వ్యాఖ్యానించారు. మీ టాలెంట్, స్కిల్స్‌ను బట్టి విదేశాల్లో సైతం ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికలు దోపిడి దారులకు పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధం. దోపిడి దారులు దోచుకున్న డబ్బంతా పేదలకు పంచుతాం. కౌరవ సభను గౌరవ సభగా చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వచ్చే కురుక్షేత్రంలో కౌరవ వధ జరగాలని ఎద్దేవా చేశారు.




విజయవాడ రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్ర ప్రసాద్‌ని పరామర్శించిన టీడీపీ అధినేత నారా.చంద్రబాబు నాయుడు

# అప్పుల తిప్పలు - వడ్డీల ఊబిలో రాష్ట్రం




దేశంలో అప్పు భారం అధికంగా ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటం జగన్ రెడ్డి దివాలకోరు ఆర్థిక విధానాలకు నిదర్శనం. ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ ప్రజలపై పన్నుల భారం మరింత పెంచుతున్నారు. పెంచుతున్న పన్నులు, పెరిగిన ధరల వల్ల పేద, మధ్య తరగతి బ్రతుకులు తలకిందులవుతున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పుల కంటే జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పు రెట్టింపుగా ఉంది. చంద్రబాబు ప్రభుత్వం కన్నా జగన్ రెడ్డి ప్రభుత్వానికి రెవెన్యూ రాబడులు కూడా ఎక్కువ. అప్పులు ఎక్కువ చేసినా, రెవెన్యూ వసూళ్లు ఎక్కువగా ఉన్నా ఏపీలో అభివృద్ధి మాత్రం శూన్యం. తక్కువ అప్పు చేసిన పొరుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ఏపీ కన్నా ముందున్నాయి. లూటీ కోసమే మితిమీరిన అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని వడ్డీల ఊబిలోకి నెట్టారు. 2018 నాటికి వడ్డీ చెల్లింపుల భారం రూ.18 వేల కోట్లు కాగా, అది రూ.50 వేల కోట్లకు పెంచే విధంగా మితిమీరిన అప్పులు చేశారు.

| వివరాలు | రూ. కోట్లలో |
|---|---|
| మార్చి 31, 2019 నాటికి ఉన్న అప్పులు (శ్వేతపత్రం 10.07.2019 ప్రకారం) | 3,62,375 |
| 2019 ఏప్రిల్ నుండి 2023 మార్చి వరకు అప్పులు | 6,72,510 |
| 2023 ఏప్రిల్ నుండి మే వరకు అప్పు | 13,500 |
| 4 ఏళ్లలో జగన్ రెడ్డి ఒక్కడే చేసిన అప్పు | 6,86,010 |
| 66 ఏళ్లలో 18 మంది సి.ఎంలు చేసిన అప్పు | 3,62,375 |

- సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు పోగా మిగిలిన రూ.4.86 లక్షల కోట్లు ఏమయ్యాయి?
- అభివృద్ధి లేదు, సంక్షేమంపై చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఖర్చు కన్నా తక్కువే.
- అయితే పెంచిన అప్పులు, వేసిన పన్నులు, పెంచిన ఛార్జీలు ద్వారా వచ్చిన రూ.9. 48 లక్షల కోట్లు ఏమయ్యాయి?
- జగన్ రెడ్డి లూటీ, దుబారాకు బలయ్యాయి. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నది.

## ● సంక్షేమంలో మోసం:

- టిడిపి ప్రభుత్వం ఏడాదికి సరాసరి రూ. 32,800 కోట్లు అప్పు చేయగా జగన్ రెడ్డి మాత్రం ఏడాదికి రూ. 1,71,502 కోట్లు అప్పు చేశారు.
- జగన్ రెడ్డి ప్రభుత్వం నాలుగేళల్లో రూ. 6,86,010 కోట్లు అప్పు తెచ్చి సంక్షేమంపై రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. మిగిలిన రూ.4.86 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి పోయాయి?
- ప్రభుత్వ గ్యారంటీలు బడ్జెట్ మాన్యువల్ పరిమితి మించిపోయాయి. 90 శాతం నుంచి 180 శాతంకు పెరిగాయి. రెట్టింపు అయ్యాయి.
- ఎఫ్ఆర్.బి.ఎం నిబంధనలను ఉల్లంఘించారు. వివిధ శాఖలకు అసెంబ్లీ ఆమోదం పొందిన బడ్జెట్ కేటాయింపులను గాలికి వదిలేశారు.
- అసెంబ్లీ గౌరవాన్ని మంటగలిపారు. సహజవనరులను నిలువుదోపిడీ చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసే దుస్థితికి తెచ్చారు.
- అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ ప్రజలపై పన్నుల భారం మరింత పెంచుతున్నారు.
- పెంచుతున్న పన్నులు, ధరల పెరుగుదల వల్ల పేద, మధ్య తరగతి బ్రతుకులు తల్లక్రిందులవుతున్నాయి.
- ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించలి దుస్థితి రాష్ట్రంలో నెలకొంది.
- ఉద్యోగులు, పింఛన్ దారులకు కలిపి మొత్తం రూ.30 వేల కోట్లు బకాయిలు చెల్లించాలి.
- ప్రజల కొనుగోలుశక్తి దారుణంగా పడిపోయింది, పొదుపుశక్తి పూర్తిగా మందగించింది.
- నాలుగేళ్లల్లో చేపట్టిన అభివృద్ధి మచ్చుకైనా లేదు. దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ అప్రదిష్టపాలైంది.
- తన లూటీ, దుబారాతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి భావితరాల భవిష్యత్‌ను సర్వనాశనం చేశారు.
- ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ చేసిన మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ 20 వ స్థానంలో ఉంది.
- ఆక్స్ ఫామ్ నివేదిక ప్రకారం గినీ అసమానతల్లో 34వ స్థానం నుంచి 43వ స్థానంకు ఎగబాకింది.

### టిడిపి ప్రభుత్వం

| Year | Budget (Rs.in Cr) | Revenue (Rs.in Cr) | Welfare spent | % |
|---|---|---|---|---|
| 2014-15 | 1,11,824 | 86,030 | 49021 | 56.98 |
| 2015-16 | 1,13,049 | 1,11,190 | 54310 | 48.84 |
| 2016-17 | 1,35,688 | 1,32,529 | 68710 | 51.85 |
| 2017-18 | 1,56,999 | 1,37,499 | 61920 | 45.03 |
| 2018-19 | 1,91,063 | 1,48,712 | 44530 | 29.94 |
| Total | 7,08,623 | 6,15,960 | 278491 | 45.21 |

### వైసిపి ప్రభుత్వం

| Year | Budget (Rs.in Cr) | Revenue (Rs.in Cr) | Welfare spent | % |
|---|---|---|---|---|
| 2019-20 | 2,27,974 | 1,55,075 | 42262 | 27.25 |
| 2020-21 | 2,24,789 | 1,73,366 | 50230 | 28.97 |
| 2021-22 | 2,29,779 | 2,09,995 | 44,508 | 21.19 |
| 2022-23 | 2,57,257 | 1,79,827 | 40000 | 22.24 |
| Total | 9,39,799 | 7,18,263 | 177000 | 24.64 |

- బటన్ నొక్కుతున్నానని ఎప్పుడూ చెప్పే జగన్ రెడ్డి సంక్షేమ పథకాల్లో కోతలు తప్ప చేసింది సున్న
- టిడిపి ఐదేళ్ల ఆదాయం కన్నా వైసీపీ నాలుగేళ్ల ఆదాయం రూ. 1.2 లక్షల కోట్లు ఎక్కువ. కానీ సంక్షేమానికి 25 శాతం కూడా ఖర్చు చేయలేదు.
- టీడీపీ ప్రభుత్వం సంక్షేమానికి ఖర్చు చేసిన దాని కన్న వైసీపీ ప్రభుత్వం 20.57 శాతం తక్కువ ఖర్చు పెట్టారు.
- ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి)లో రాష్ట్రం 19 వ ర్యాంకుకు పడిపోయింది.
- రాష్ట్రంలో వీసమెత్తు అభివృద్ధి జాడ కనబడటం లేదు.
- జగన్ రెడ్డి నాలుగేళ్లలో రూ. 6,72,511 కోట్లు అప్పు చేసి రాష్ట్ర ప్రజలపై రూ.2 లక్షల తలసరి అప్పు పెంచారు.

## ● కాగ్ వ్యాఖ్యానాలు:

- వైసీపీ ప్రభుత్వం ఆర్థిక నిర్వహణలో దుర్మార్గమైన తప్పులు చేస్తోందని స్వయంగా కాగ్ చెప్పింది. జగన్ రెడ్డి ప్రభుత్వం
సమర్పిస్తున్న లెక్కలపై కాగ్ తీవ్ర అభ్యంతరాలు తెలిపింది.
- అసెంబ్లీకి చూపకుండా, చెప్పకుండా లక్షా ఇరవై వేల కోట్లు అప్పు చేసిందని కాగ్ స్వయంగా 22 మార్చితో ముగిసే
ఆర్థిక సంవత్సరపు పరిస్థితిని గురించి చెప్పింది.
- దేశ చరిత్రలో క్వాలిఫైడ్ ఒపీనియన్ పేరుతో 2020-21 లో ఆడిట్ సర్టిఫికేట్ ఏపీకి మాత్రమే ఇచ్చారు.
- కార్పొరేషన్ అప్పులు తనకు ఇచ్చిన మేరకే చెప్పగలమని....కానీ, కార్పొరేషన్ అప్పుల గురించి పూర్తి సమాచారం
ఇవ్వడం లేదని చెప్పింది.
- 21-22 లో ఖర్చు చేసిన ప్రతి రూపాయి లో 51 పైసల అప్పు ఉందని కాగ్ చెప్పింది.
- 21-22 అంతంలో 26500 కోట్లు బడ్జెట్ ను ఖర్చు చేయకుండా మురగ బెట్టారు.
- చాలా ప్రభుత్వ సంస్థలు (పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్) ఆడిట్ చేసి రిపోర్టులు ఇవ్వడం లేదని 2022 మార్చికి 97 పిఎస్‌యు 58 లలో 14 మాత్రమే ఆడిట్ అయ్యాయని చెప్పింది.
- కేంద్రం ఇచ్చిన నిధులు వేరే వాటికి మళ్లించి ల్యాప్స్ అనే పేరుతో మురగబెట్టినారు. ఇందులో ఎన్ఆర్ఎం కు ఇచ్చిన నిధులు, సెంటల్ స్కీం లకు వెచ్చిన కేంద్ర/రాష్ట్ర నిధులు, రాష్ట్ర పథకాలకు సంబంధించిన నిధులు ఉన్నాయి. ఈ విధంగా ఆర్థిక అవకతవకలు పేద వారికి ఎక్కువ నష్టాన్ని కలిగిస్తున్నాయి.

## తీర్మానం:

జగన్ రెడ్డి లూటీ ప్రల జీవితాలకు శాపంగా మారింది. ప్రజల కొనుగోలుశక్తి దారుణంగా పడిపోయింది, పొదుపుశక్తి పూర్తిగా మందగించింది. గత 4 ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి మచ్చుకైనా లేదు. దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్ అప్రదిష్టపాలైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. నిరుద్యోగం ప్రబలిపోయింది, సంక్షేమం చట్టుబండలైంది. అన్నివర్గాల ప్రజల్లో అశాంతి నెలకొంది, కరోనా కన్నా జగన్ చేసిన లూటీనే ఈ ఆర్థికసంక్షోభానికి కారణం. జగన్ రెడ్డి తన లూటీతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారు. భావితరాల భవిష్యత్ ను సర్వనాశనం చేశారు. నాశనానికి నిలువెత్తు రూపంగా జగన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో మిగిలిపోతాడు. అవినీతి పాలన సృష్టించిన వినాశనం ప్రజల కళ్లెదుటే ఉంది. రాబోయే ఎన్నికల్లో ఈ అవినీతి, అరాచక పాలకుడైన జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్‌ను కాపాడాలి.

## సంపాదకీయం

పార్టీ పాటలు

# అమ్మఒడి అంతా మోసం, దగా!

అమ్మఒడి పథకంతో అద్భుతాలు సృష్టిస్తామని నమ్మబలికి అధికారంలోవచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం అమ్మ ఒడి అమలు తీరు చూస్తే అంతా మోసం.దగా అని చెప్పాలి. పిల్లలను బడులకు పంపకుండా పనులకు పంపుతున్నారని పిల్లలకు బడికి పంపితే అమ్మ ఒడి పథకం ద్వారా తల్లికి రూ.15,000 ఇస్తాం అన్నారు. ఒక బిడ్డను బడికి పంపితే రూ.15,000. ఇద్దరి బిడ్డలను బడికి పంపితే రూ.30,000 తల్లికి సంవత్సరానికి జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక,అవసరం తీరాక అమ్మవడి లబ్ధి దారుల సంఖ్యను తగ్గించి ఖర్చు తగ్గించుకొన్నారు. అమ్మఒడి అమలు తీరు చూస్తే ఆ పథకంపై జగన్ ప్రభుత్వానిది అంతా ప్రచారర్భాటమేనని తేలిపోయింది.అమ్మఒడి ద్వారా ఇవ్వాల్సింది 83 లక్షల మందికి.ఇస్తున్నది 43 లక్షలమందికి మాత్రమే.ఇస్తానన్నది రూ 15 వేలు. ఇస్తున్నది రూ 13 వేలు మాత్రమే.అమ్మఒడి పథకం అమలులో కోతలు,కొర్రీలు. అధికారంలోకి వస్తే ఎంత మంది పిల్లలున్నా ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఐదుసార్లు అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చారు.పథకం అమలు చెయ్యడం మొదలైన దగ్గర నుండి ప్రభుత్వానికి పురిటి నొప్పులు మొదలయ్యాయి. విద్యార్థుల హాజరు75 శాతం ఉండాలి.300 యూనిట్ల కన్నా తక్కువ విద్యుత్తు వాడాలి,కొత్తరేషన్ కార్డు ఉండాలి. రేషన్ కార్డు బ్యాంక్ అకౌంట్ తో లింక్ ఉండాలి. ఆధార్ కార్డు లో కొత్త జిల్లా పేరు ఉండాలి అంటూ ఇలా అడ్డమైన ఆంక్షలు విధించి అమ్మ ఒడి పథకానికి అంటకత్తెర వేశారు.అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది మాత్రం చెప్పినట్టే రూ.15 వేలు వేసారు.రెండో ఏడాది టాయిలెట్ల నిర్వహణ ఖర్చు పేరుతో రూ.1000 వెనక్కి తీసుకున్నారు. మూడో ఏడాది స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్ అంటూ మరో రూ.1000 గుంజుకొన్నారు. గతేడాది నుంచి తల్లులకు రూ.13, 000 మాత్రమే ఇస్తున్నారు. కోతలు ప్రభుత్వ బడులకే పరిమితం కాకుండా, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకూ రూ.2 వేలు కోత పెట్టడం దారుణం.ప్రభుత్వ పాఠశాలలకు టాయిలెట్లు. భవనాల నిర్వహణకు నిధులు ఇస్తున్నారు కాబట్టి రూ 2000 వేలు వెనక్కి తీసుకొవడంలో అర్థం వుంది. మరి ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వదు కదా అలాంటప్పుడు ప్రైవేటు బడుల పిల్లలకు కూడా రూ 2000 వెనక్కి ఎలా తీసుకొంటారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఏడాదికి రూ.15,000 చొప్పున ఐదుసార్లు అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వాయిదాల పథకంగా మార్చి దానిని ఈ నాలుగేళ్లలో ఇప్పటి వరకు మూడుసార్లు మాత్రమే ఇచ్చారు.

ఏటా జూన్‌లో బడులు తెరుస్తారు. పిల్లల కోసమే నగదు ఇస్తే బడులు తెరిచే ముందు నగదు విడుదల చేయాలి. కానీ 2019-20, 2020-21 విద్యా సంవత్సరాల్లో సంక్రాంతి పండగ సమయంలో ఖాతాల్లో వేశారు. 2021-22 విద్యా సంవత్సరంలో 2022 జనవరిలో ఇవ్వాల్సిన నగదును ఒకేసారి జూన్‌కు వాయిదా వేశారు. దీంతో రెండు, మూడు విడతల మధ్య ఏడాదిన్నర గ్యాప్ వచ్చింది. ఈ ఏడాది ఎప్పటి లాగే జూన్ 12న బడులు తెరుస్తున్నందున కనీసం ఒకవారం ముందు అంటే ఈ నెల మొదటి వారంలో నగదు ఇవ్వాలి. అయితే ఈ నెల చివరిలో నగదు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల పాలనలో ఓ ఏడాది అమ్మఒడికి మంగళం పాడి ఒక ఏడాది నిధులు మిగుల్చుకొన్నది. అంతే కాదు అమ్మవడి ద్వారా 83 లక్షల మందికి ఇవ్వాల్సి వుంది . కానీ 2019 - 2020 లో, 42,80,823 మందికి-2020 - 2021 లో, 44,48,865 52,463 మందికి,ఇవ్వగా 2021-2022కి అమ్మ ఒడిని ఎగ్గొట్టారు.2022- 2023 లో 43,96,402 మందికి మాత్రమే ఇచ్చారు. లబ్ధిదారుల సంఖ్యను తగ్గించి ఖర్చు తగ్గించుకొన్నారు.2019-2020 15,000 కోట్లు. 2020-2021 14,000 కోట్లు. 2022-2023 13,000 కోట్లు ఖర్చు తగ్గించుకొన్నారు. ఒక్కొక్కరికి రూ.1000 తగ్గించడం ద్వారా దాదాపు రూ.500 కోట్ల మేర దాచుకొన్నారు. తర్వాత మరో రూ.1000 తగ్గించి రూ.500 కోట్లు దాచుకొన్నారు. అమ్మవడి ద్వారా ప్రభుత్వానికి 2019-2020 రూ. 6,349 కోట్లు ఖర్చు అయితే నాన్నతాగే మద్యం ద్వారా రూ.20,046 కోట్లు ఆదాయం రాగా, 2020-2021లో అమ్మవడి ద్వారా ప్రభుత్వానికి రూ.6,673 కోట్లు ఖర్చు అయితే.నాన్న తాగే మద్యం ద్వారా రూ.20,895 కోట్లు ఆదాయం వచ్చింది. 2021-2022 లో రూ.6,595 కోట్లు ఖర్చు అయితే నాన్న తాగే మద్యం ద్వారా రూ.25,482 కోట్లు ఆదాయం వచ్చింది. అంటే మూడేళ్లలో అమ్మ ఒడికి ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.19,617 కోట్లు మాత్రమే. అంటే ఎవరి డబ్బుతో అమ్మ వడి పథకం అమలు చేస్తున్నారో అర్థం చేసుకోవాలి ప్రజలు. ఎవరి డబ్బుతో ఎవరిని బాగు చేస్తున్నారో తెలుసుకోవాలి.ఒక చేత్తో ఇస్తున్నారు. మరో చేత్తో గుంజు కొంటూ గొప్పలు చెప్పుకొంటూ తాము దయామయులు గా వెలిగిపోతున్నారు. ఈ వాస్తవాలు ప్రజలు గుర్తించాలి.

విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఎగ్గొట్టి అమ్మ ఒడి పేరుతో 83 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 43 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తూ నమ్మకద్రోహం చేశారు. అమ్మ ఒడికి రూ.15వేలు నుంచి రూ.13వేలకు కుదించారు. అమ్మ ఒడికి ఖర్చు చేసింది రూ.19,617 కోట్లు మాత్రమే . విదేశీ విద్యను నిర్వీర్యం చేశారు. టీడీపీ ప్రభుత్వం 4,528 మంది విద్యార్థులను విదేశీ విద్యకు రూ. 378కోట్ల ఆర్థిక సాయం అందిస్తే వైసీపీ ప్రభుత్వం ఒక్క విద్యార్థికి సాయం అందించలేదు. పైగా గతంలో విదేశాలకు వెళ్లిన విద్యార్థులకు నిధులు విడుదల చేయకుండా ముప్పు తిప్పలు పెట్టారు. టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ ఇవ్వగా వైసీపీ ప్రభుత్వం దానిని 10 లక్షల మంది విద్యార్థులకు కుదించింది. పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ ను రద్దు చేసి వెనకబడిన వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యను అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 3 వ స్థానంలోవైసిపి హయాంలో దానిని 19 స్థానానికి దిగజార్చారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులచే మద్యం షాపుల వద్ద ఉంచి మద్యాన్ని అమ్మించిన హీన చరిత్ర జగన్ ప్రభుత్వానిది. రాష్ట్ర వ్యాప్తంగా 1160 ప్రభుత్వ పాఠశాలల స్థలాల్లో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు.విశ్వ విద్యాలయాల వీసీలను ఒకే వర్గానికి చెందిన వారికి కేటాయించి విద్యాలయాలను అధికారపక్షం కార్యాలయాలుగా మార్చి రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు.నాడు-నేడు పథకం అంటూ రంగులు మార్చి దోచుకుంటున్నారు. కేంద్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన NAS (National Achievement Survey) 2021 రిపోర్టు ప్రకారం ప్రభుత్వం నాడు-నేడు పేరుతో చేస్తున్న మోసపుకారి విధానాన్ని బట్టబయలయ్యింది. దీనిని బట్టి జగన్ రెడ్డి పరిపాలనలో విద్యారంగ పరిస్థితి ఎంత దయనీయంగా తయారు అయిందో అర్థం అవుతుంది. ప్రభుత్వ పనితీరుకు తగ్గట్లుగానే చదువుల నాణ్యతా నేలబారుగా మారింది. ప్రభుత్వం విద్యారంగానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో విద్యార్థులను సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కనీస సౌకర్యాలు లేక కునారిల్లుతున్నాయి. ఎవరు ఏమన్నా అమ్మఒడి పథకంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని నమ్మబలికి అధికారంలో వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం అమ్మఒడి అమలు తీరు చూస్తే అంతా మోసం, దగా అని చెప్పాలి.

# యువగళం దెబ్బకు అధికారపార్టీకి ముచ్చెమటలు

## - ఆదోని డిగ్రీ కళాశాలకు ఆఘమేఘాలపై జి.ఓ. -

యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ క్షేత్రస్థాయి సమస్యలపై నిలదీస్తుండటంతో అధికారపార్టీకి ముచ్చెమటలు పడుతున్నాయి. ఆదోనిలో లోకేష్ పాదయాత్ర సందర్భంగా డిగ్రీకాలేజి లేక అక్కడి విద్యార్థులు తాము పడుతున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన లోకేష్ 21-4-2023న ఆదోనిలో జరిగిన బహిరంగసభలో అధికారంలోకి వచ్చాక ఆదోనిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తానని ప్రకటించారు. సర్కారు తీరుపై ప్రజల్లో నెలకొన్న ఆగ్రహజ్వాలలను పసిగట్టిన ప్రభుత్వం ఆదోనిలో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ 31-5-2023న ఆగమేఘాలపై జిఓ జారీచేసింది. యువగళం ప్రజల్లో చైతన్యాన్ని రగల్చడమేగాక దున్నపోతు సర్కారులో సైతం చలనం కలిగిస్తోంది అనడానికి ఈ జిఓనే ఉదాహరణ.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Higher Education - Sanction of new Government Degree College at Adoni, Kurnool District - Fresh Administrative Sanction - Orders - Issued.

HIGHER EDUCATION (CE) DEPARTMENT

G.O.Ms.No.36 Dated:21/05/2023

Read the following:

1. G.O.Ms.No.19, Higher Education (CE) Dept., dated: 24.02.2019.
2. From the CCE, A.P., e-file bearing Computer No:1996759.

ORDER

In the circumstances reported by the Commissioner of Collegiate Education, A.P in the reference second read above, after careful examination of the matter, Government hereby accord fresh administrative sanction for establishment of new Government Degree College at Adoni, Kurnool District.

2. The Commissioner of Collegiate Education, A.P shall take further action accordingly.

3. This orders issues with the concurrence of the Finance Dept., vide their U.O.No.FIN01-FMU0MISC/59/2021-FMU-THE, ComputerNo:1460174, dt:24.04.2023.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

J.SYAMALA RAO
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Collegiate Education, Mangalagiri, Guntur District.
The Accountant General, A.P., at Vijayawada.
The Director of Treasuries and Accounts, A.P. Vijayawada
The Director of Works and Accounts, Ibrahimpatnam, Vijayawada, A.P.
The Pay and Accounts Officer, Ibrahimpatnam, Vijayawada, A.P.

Copy to:
The PS to Spl.CS to C.M.
The OSD to Min (Education)
The P.S. to Prl. Secretary to Govt.HE. Dept.
The Finance (FMU-HE&SDT) Department.
S.C./S.F.

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

చైతన్యరథం

# కనుపూరు చెరువు కేంద్రంగా చెలరేగుతున్న 'కాకాణి' మైనింగ్ మాఫియా : సోమిరెడ్డి

**చెరువును పరిశీలించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**





వెంకటాచలంలోని కనుపూరు చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని మీడియాతో వెళ్ళి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. జగనన్న రాజ్యం వచ్చాక తోడేరు రెడ్డి ఇలాఖాలో కొండలు, గుట్టలు, తిప్పలతో పాటు చెరువులు కూడా లేచిపోయే రూపుకోల్పోయే పరిస్థితి వచ్చింది. రైతుల భూమి మెరక పేరుతో క్యూబిక్ మీటర్ కు రూపాయి లెక్కన చెల్లించి అనుమతులు తెచ్చుకుని ఎంతో విలువైన మట్టిని ప్రైవేటు లేఅవుట్లకు, మంత్రి సొంత భూములకు తరలిస్తున్నారన్నారు. వెంకటాచలం నుంచి అల్లీపురం రోడ్డులోని లేఅవుట్లకు, కొండాయపాళెం రోడ్డులోని ప్లాట్లకు మట్టిని తోలు తున్నారన్నారు. కనుపూరు చెరువులో నెల రోజులుగా నాలుగు ప్రొక్లెయిన్లతో రేయింబవళ్లు మట్టిని తవ్వేస్తున్నారు. ఒక టిప్పర్ తో రోజుకు పది ట్రిప్పులు వేస్తుండగా, ఒక్కో మిషన్ కింద పది టిప్పర్లు మట్టి ఎత్తుకెళుతున్నారన్నారు. ఒక్కో మిషన్ కింద రోజుకు 2,100 క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వుతున్నారు. నిబంధనల ప్రకారం లేఅవుట్లకు మట్టి తరలించేందుకు క్యూబిక్ మీటరుకు రూ.231 చెల్లించాలి. లేఅవుట్లకు మట్టి తోలాలంటే ఒక్కో మిషన్ కింద రోజుకు రూ.5 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాలి. నాలుగు మిషన్ల కింద రోజుకు రూ.20 లక్షలు ప్రభుత్వ ఖజానాకు జమవ్వాలి. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ మైనింగ్ కారణంగా ఎంతో చరిత్ర కలిగిన కనుపూరు చెరువు పూర్తిగా రూపుకోల్పోతోంది. మట్టి మాఫియా తవ్వకాలతో చెరువులో పెడుతున్న బావుల కారణంగా పశువులకు ప్రమాదం ఏర్పడింది. ఆ గుంతల్లో నిలిచే నీటి కారణంగా రైతుల పొలాల్లో నెమ్ము చేరి ఇబ్బందులు ఎదురుకానున్నాయి. సోమశిల జలాశయం కింద రెండో పంటకు నీరిచ్చినప్పటికీ ఒక్క కనుపూరు చెరువుకు మాత్రమే ఇవ్వలేదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి బ్రోకర్ల మట్టి వ్యాపారం, ఆయన సొంత భూములను ఫిల్లింగ్ చేసుకోవడానికే కనుపూరు చెరువుకు నీళ్లు ఇవ్వకుండా ఆపారు. రెండో పంటకు నీళ్లు ఇవ్వకుండా ఆపి మట్టి వ్యాపారం చేసుకోవడానికి ఈ నాయకులకు సిగ్గుందా అని ప్రశ్నించారు. నెల్లూరు నగరంతో పాటు చుట్టపక్కల ప్రాంతాల్లోని లేఅవుట్లన్నింటికి కనుపూరు చెరువు నుంచే మట్టిని తోలి నిత్యం లక్షలు ఆర్జిస్తున్నారు. ఓ వైపు నిత్యం రూ.20 లక్షలు ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుండగా, మరోవైపు చెరువు నామరూపాల్లేకుండా పోతోంది. నిత్యం నాలుగు హిటాఛీలు మట్టి తవ్వుతూ, 40 నుంచి 50 టిప్పర్లు రేయింబవళ్లు మట్టి ఎత్తుకెళుతుంటే జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు నిద్రపోతున్నారా అని అడిగారు. స్పందనలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని కలెక్టర్ కు ఐఏఎస్ హోదా ఎందుకో.. అక్రమాలు జరుగుతుంటే అడ్డుకోవడానికి పౌరుషం లేదా అన్నారు. పట్టపగలు దోపిడీ జరుగుతుంటే ఉన్నత విద్యావంతులైన అధికారులు చూస్తూ ఊరుకోవడం దుర్మార్గమన్నారు. విరువూరు రీచ్ లో అక్రమంగా ఇసుక మైనింగ్ చేస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోరా..ప్రజల సొత్తుతో జీతం తీసుకునే ఆఫీసర్లమని భావిస్తున్నారా...లేక అధికార పార్టీ నేతల ఇళ్లలో పని మనుషులమనుకుంటున్నారా అని దుయ్యబట్టారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బ్రోకర్ గా వ్యవహరిస్తున్న ఓ వ్యక్తి సెంటు లేకపోయినా కేవలం మట్టి, గ్రావెల్ వ్యాపారంతో ఇటీవలే రూ.2 కోట్లతో బిల్డింగ్ కట్టారని స్థానికులు చెబుతున్నారు. సాధారణ బ్రోకరే రూ.2 కోట్లతో ఇల్లు కట్టాడంటే ఇక మంత్రి సంపాదన ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, వారి కుటుంబ సభ్యులు, బినామీలు, అనుచరులు కోట్లు సంపాదించుకుని సుభిక్షంగా ఉండాలి..ఆ చెరువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు మాత్రం నాశనమైపోవాలా అని ప్రశ్నించారు. ఓ వైపు జగన్ రెడ్డి రాష్ట్రాన్ని హోల్ సేల్ గా దోచుకుంటుంటే ఇక్కడ మంత్రులు, వారి మనుషులు రిటైల్ గా దోచుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోపై జోన్ 4, 5 నియోజకవర్గాల్లో చర్చావేదికలు

- రాష్ట్ర వ్యాప్తంగా 133 నియోజకవర్గాలలో చర్చా వేదికలు
- 7వ తేదీన జోన్-1, 2, 8వ తేదీన జోన్-3, 9వ తేదీన జోన్-4,5 నియోజకవర్గాలలో చర్చా వేదికలు



అమరావతిలో మహిళా, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తొలి ఎజెండా భవిష్యత్తుకు గ్యారెంటీపై జోన్-4, 5 పరిధిలో ఉన్న నియోజకవర్గాలలో శుక్రవారం చర్చావేదిక కార్యక్రమాలను నిర్వహించారు. రైతులు, మహిళలు, యువకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ నాయకులతో "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో పోస్టర్‌ను రిలీజ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మొదటి మేనిఫెస్టోను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త మేనిఫెస్టోలోని మహాశక్తి, తల్లికి వందనం, అన్నదాత, యువగళం నిరుద్యోగ భృతి తదితర పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన ఆశయం పేదల సంక్షేమం. ఈ కారణంగానే వృద్ధులకు పింఛన్లు, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాలు అమలు చేసి సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్ళిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని పేర్కొన్నారు. ఆ ఒరవడిని కొనసాగిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ఇటీవలే రాజమహేంద్రవరం వేదికగా జరిగిన మహానాడులో ఆరు సంక్షేమ పథకాలను ప్రకటించారని అన్నారు. సంక్షేమం - అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా చంద్రబాబునాయుడుకి మాత్రమే ఉందన్నారు. తెలుగుదేశం ప్రకటించిన మానిఫెస్టోలోని పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే, వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు.

వైసీపీ ప్రభుత్వ నయవంచక పాలనలో మోసపోయిన రాష్ట్ర ప్రజలు జగన్ మోసపు రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని వాఖ్యానించారు. ఈ సమావేశాల్లో పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర స్థాయి నాయకులు, పార్లమెంట్ కమిటీ నాయకులు, నియోజకవర్గ పరిశీలకులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ స్థాయి నాయకులు, క్లస్టర్ యూనిట్ , బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ

**- 6వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న నిరంకుశ విధానాల వల్ల అభివృద్ధిలో రాష్ట్రం యాభై ఏళ్ళు వెనక్కు వెళ్ళిపోయిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ చంద్రబాబునాయుడు సరికొత్త విధానాలతో వస్తున్నారని, చంద్రబాబును ఎన్నికల్లో గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని గద్దె రామమోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం 6వ డివిజన్ పరిధిలో బ్రహ్మానందరెడ్డి నగర్ మొదటి రోడ్డులో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం డివిజన్లోని ముగ్గురు నిరుపేద కార్యకర్తలకు ఒకొక్కరికి రూ.15వేలు విలువ చేసే మూడు తోపుడుబళ్ళు (మొత్తం రూ.45 వేల విలువైన తోపుడుబండ్లు) ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి రాక్షస మనస్తత్వానికి, ఆయనకు ఉన్న నిరంకుశ విధానాలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. చంద్రబాబునాయుడు కొత్త విధానాలతో ముందుకు వస్తున్నారని, చంద్రబాబు నాయుడు రాకకోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు.

జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రం యాభై ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కు వెళ్ళిందనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో పేదలు మరింత పేదలుగా, మధ్యతరగతి వారు పేదలుగా మారారన్నారు. చంద్రబాబునాయుడు హయంలో గ్యాస్ సిలెండర్ రూ. 600లు ఉండేదని, రూ.150లు సబ్సిడీ సొమ్ము బ్యాంక్లో జమ అయ్యేదని, ఇప్పుడు రూ.1250 గ్యాస్ సిలెండర్ అయ్యిందన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరంలో 3 గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇస్తామన్నారు. అమ్మఒడి పథకం ఎంతో మంచి పథకమని ఆ పథకాన్ని కూడా జగన్మోహన్రెడ్డి సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. అర్హులను వారికి ఏవో కారణాలు చూపించి ఈ పథకం రాకుండా చేసే ఆలోచనలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎటువంటి అడ్డంకులు పెట్టకుండా అర్హులైన అందరికి ఒక ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరిపై భారాలు వేయకుండా సంపద సృష్టించి ఆ నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. హైదరాబాద్లో చంద్రబాబు నాయుడు అనుసరించిన విధానాల వల్లనే ఇప్పుడు తెలంగాణాలో సంపద వస్తోందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామన్నారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాదిరిగా ప్రజలపై భారాలు వేసి సంక్షేమ పథకాలను అమలుచేయని, సంపదను సృష్టించి వచ్చిన ఆదాయంతో సంక్షేమ పథకాలను అమలుచేస్తామన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రజావ్యతిరేఖ విధానాలపై యుద్ధం ప్రకటిస్తున్నామని చెప్పారు. జగన్మోహన్రెడ్డి పాలనతో పేదలు ఆకలితో ఉంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి డిపాజిట్లు కూడా రాని విధంగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నార న్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు పడాల గంగాధర్ మాట్లాడుతూ డివిజన్లో నిరుపేద కుటుంబాలకు చెందిన ముగ్గురు కార్మికులకు జీవనోపాధి నిమిత్తం మూడు తోపుడు బండ్లను ఉచితంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషికి నిజమైన సంక్షేమం అంటే ఇదేనన్నారు. సంవత్సరానికి రూ.10 వేలు ఇచ్చి పేదల సంక్షేమం చేశామని జగన్మోహన్రెడ్డి అనుకుంటున్నారన్నారు. చంద్రబాబునాయుడు హయంలో స్కిల్ డవప్మెంట్ శాఖ ద్వారా ఎన్నో వేల మందికి నైపుణ్యాలను పెంచేలా శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. జగన్మోహన్రెడ్డి హయాంలో 800 మందికి స్కిల్ డవలప్మెంట్లో శిక్షణ ఇచ్చారని, వారికి ఉద్యోగాల రాకపోవడంతో తామంతా మీ కార్యాలయం దగ్గర ఆత్మహత్యలు చేసుకుంటామని జగన్మోహన్రెడ్డి కార్యాలయం చుట్టూ తిరుగు తున్నా టరన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డి అధికారం నుంచి దిగిపోయి చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యమ్రంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, పునుగుమాటి మోహనరావు, అమిర్నేని కరుణకుమారి, మొకర గురునాధం, సప్పా శ్రీనివాస్, మద్ది సుబ్బారావు, పడాల నాగు, మొకర రామారావు, వనుము దుర్గారావు, షేక్ షకీలా, వడ్డేపల్లి కేశవ్, మొకర సోమినాయుడు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పోస్టర్ టిడిపి నాయకులు



మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతో పాటు ఇతరు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తొలి ఏజెండా "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో గురించి చర్చించడానికి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు "ఆదోని  నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. మొదటిగా అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం రైతులు, మహిళలు, యువకులు, బిసి,ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ నాయకులతో "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో పోస్టర్ని రిలీజ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నగారు,టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి  నాయుడు,కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి  "భవిష్యత్తు గ్యారెంటీ" ప్రోగ్రాం గురించి నాయకులు, కార్యకర్తలతో చర్చించి ప్రజల్లోకి ఈ మినీ మేనిఫెస్టో తీసుకెళ్లాలన్నారు.

**భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో :**

**మహాశక్తి పథకం :**

1. 18 ఏళ్ళు నిన్న శ్రీ కి ఆడబిడ్డ కింద నెలకు రూ.1500 లు

"తల్లికి వందనం" పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 లు.

"దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం. "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం

2. ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యోగాలు. ప్రతి నిరుద్యోగికి "యువగళం నిధి" కింద నెలకు రూ. 3,000 లు.

3. "అన్నదాత పథకం" కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 ల ఆర్థిక సహాయం.

4.బీసీలకు రక్షణ చట్టం తెచ్చి... వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము.

5. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్

6. ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు. పేదలను సంపన్నులను చేస్తాము.

చైతన్యరథం

# చంద్రబాబు, లోకేష్ భద్రతపై వైసీపీ కుట్రలు

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చంద్రబాబు, లోకేష్ పై వైకాపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. చంద్రబాబు జడ్ ప్లస్ భద్రతపై వైకాపాకు ఎందుకంత కడుపుమంటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. జడ్ ప్లస్ భద్రత తొలగించాలని వైకాపా నేతలు పదే పదే ఎందుకంటున్నారని... చంద్రబాబుకు కల్పిస్తున్న భద్రతపై సభాపతి, ఉప సభాపతి వ్యాఖ్యల వెనుక ఉద్దేశమేమిటని ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని చంద్రబాబుపై కుట్ర ప్రణాళిక చేస్తున్నారనే అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పరాజయం అంచున ఉన్నారని.. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు, లోకేష్ కి ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యతని తెలిపారు. ముందస్తు అంటూ నిన్నటి వరకు జగన్ హడావుడి చేసి.. రెవెన్యూ గ్రాంట్ విడుదలయ్యాక.. ముందస్తు ఎన్నికలకు చరమగీతం పాడి షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు అంటున్నారు. కేంద్రం విడుదల చేసిన రూ.10 వేల కోట్లతో పాటు పోలవరానికి వచ్చే రూ.12 వేల కోట్ల నుంచి రూ.13 వేల కోట్ల నిధులను కాజేయాలన్న దురాలోచనతోనే జగన్ ముందస్తుకు వెళ్లట్లేదని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. తెదేపా మేనిఫెస్టోను పట్టించుకోవాల్సిన అవసరం లేదని జగన్. మంత్రులు అంటున్నారు.. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేయలేదని ప్రత్తిపాటి అన్నారు. సీపీఎస్ కాదు జీపీఎస్ అంటూ ఉద్యోగులను మోసం చేసిన చరిత్ర జగన్ దేనని విమర్శించారు. రాక్షస పాలనను అంత మొందించడానికి, చంద్రబాబును సీఎంను చేయడానికి ఎంతవరకైనా పోరాడతామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నేను మాట్లాడిన మాటలను తప్పుగా వక్రీకరించి వైకాపా దుష్ప్రచారం చేస్తోందని.. పూర్తి వీడియో చూస్తే వాస్తవంగా నేనేమి మాట్లాడానో తెలుస్తుందని అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడే వారి త్యాగాలను పార్టీ గుర్తిస్తుందని, చంద్రబాబు నిర్ణయాన్ని ఎవరైనా శిరసావహించాల్సిందేనని ప్రత్తిపాటి తెలిపారు. మాతృభూమి రుణం తీర్చుకోవడానికి ఎన్నారైలు చేస్తున్న సహకారంతో పాటు రాక్షస పాలనను అంతమొందించేందుకు చంద్రబాబు చేస్తున్న పోరాటానికి కూడా వారు సహకరిస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు.

# భయంతోనే గుడివాడ పర్యటన అర్ధాంతరంగా రద్దు చేసుకున్న జగన్

- ఉత్తరాంధ్ర టిడిపి ఇంచార్జి , మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దై అతన్నిఅరెస్ట్ చేసి కస్టడీకి తీసుకుంటే, కుట్రదారులు బయటకువస్తారేమోనన్న భయంతోనే ముఖ్యమంత్రి తన గుడివాడ పర్యటన అర్ధాంతరంగా రద్దుచేసుకున్నాడని మాజీఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ప్రాంత టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీ బుద్దా వెంకన్న దుయ్యబట్టారు. నేడు సుప్రీంకోర్టులో అవినాశ్ రెడ్డి బెయిల్ పిటీషన్ పై విచారణ జరగనుంది. దేశసర్వోన్నత న్యాయస్థానం తనతమ్ముడికి వ్యతిరేకంగా తీర్పునిస్తే ఏంచేయాలనే దానిపై మంతనాలు జరపడానికే జగన్ తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితమయ్యాడు. బాబాయ్ హత్యలో జగన్ సూత్రధారి అయితే, అవినాశ్ రెడ్డి పాత్రధారి అని ప్రజలకు స్పష్టంగా అర్థమైపోయింది.
గతంలో సీబీఐవ్యవస్థపై దేశవ్యాప్తంగా ప్రజలకు ఎనలేని గౌరవమర్యాదలు ఉండేవి. కానీ వివేకాహత్యకేసు విచారణలో సీబీఐ అనుసరిస్తున్నతీరుచూశాక అదేప్రజలు సీబీఐని ఛీకొడుతున్నారు. అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయకుండానే అరెస్ట్ చేసినట్టు న్యాయస్థానాలతో సీబీఐ ఎందుకు చెబుతోంది? రాజ్యాంగబద్ధంగ వ్యవహరించాల్సిన సీబీఐ ఎందుకిలా కట్టుతప్పి వ్యవహరిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. టీడీపీ న్యాయస్థానాల్ని మేనేజ్ చేస్తుందని దుష్ప్రచారం చేసేవారు. అవినాశ్ రెడ్డి అరెస్ట్ విషయంలో సీబీఐ తీరుపై ఏం సమాధానంచెబుతారని అడిగారు.
స్పీకర్, డిప్యూటీ స్పీకర్ చంద్రబాబుని ఉద్దేశించి నోటికొచ్చినట్టు మాట్లాడారు. చంద్రబాబు రక్షణలో ఎన్.ఎస్.జీ భద్రతకేవలం ఒకభాగమే. 70లక్షల సైన్యం చంద్రబాబువెంట ఉంది. చంద్రబాబు భారతదేశపు సంపద. ప్రజానాయకుడిని టచ్ చేయడం అంతతేలిక కాదని వైసీపీ గొట్టంగాళ్లు తెలుసుకుంటే మంచిది. వైసీపీఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరైనా సరే పోలీసులు, ప్రైవేట్ సెక్యూరిటీలేకుండా ప్రజల్లోకి వెళ్లగలరా? వారికి అంత దమ్ము, ధైర్యం ఉన్నాయా? గడపగడపకు జనంముందుకు వెళ్తున్నవారిపై ఇప్పటికే ప్రజలు పేడనీళ్లు కొడుతున్నారు. అలాంటి మీరు సిగ్గులేకుండా చంద్రబాబు గురించి మాట్లాడతారా అని ప్రశ్నించారు. స్పీకర్, డిప్యూటీస్పీకర్ స్థానాలు కేవలం టీచర్ పోస్టుల్లాంటివే. వారుకేకలు వేస్తేఎవరూ భయపడరు. జగన్ రెడ్డి పులివెందుల పులా? ఆమాట అనడానికి సిగ్గుండాలి. దొంగచాటుగా అర్ధరాత్రి మద్యంతాగించి మర్డర్ చేయించి, తెల్లారాక గుండెపోటని ప్రజల్ని నమ్మించినవారు పులులా? తండ్రిని చంపినవారికి శిక్షపడేలాచేయడంకోసం రాత్రనక, పగలనక, ఎండావాన లెక్కచేయకుండా కాలికి బలపంకట్టుకొని తిరుగుతున్న నిజమైన పులివెందుల పులి వివేకాకుమార్తె డాక్టర్ సునీత. వివేకాహత్యను బూచిగా చూపించి దొంగఏడుపులుఏడ్చి 151స్థానాలు సంపాదించారు. వచ్చేఎన్నికల్లో గెలవండిచూద్దామన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసు విచారణను సీబీఐ పాముమెలికలు తిప్పినట్టు తిప్పుతోంది. అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేస్తారన్నభయంతోనే జగన్ గుడివాడపర్యటన రద్దుచేసుకున్నాడు. తమ్ముడు అరెస్ట్ అయితే అసలు సూత్రధారులు బయటకువస్తారన్నభయం జగన్ ని వెంటాడుతుంది? గుడివాడలో జరిగే జగన్ కార్యక్రమానికి జనాన్ని, స్కూల్ పిల్లల్ని, అంగన్ వాడీ, డ్వాక్రామహిళల్ని తరలించడానికి వారంముందునుంచే ఉద్యోగులు పనిచేస్తున్నారు. దాదాపు 800బస్సుల్ని ఇప్పటికే గుడివాడసహా, పక్కనున్న నియోజకవర్గాలకు తరలించారు.

**విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా వెంకన్న స్పందన...**

నాని వ్యాఖ్యలపై సమయం వచ్చినపుడు స్పందిస్తాను. కేశినేని వ్యాఖ్యలు పార్టీకి నష్టంచేస్తే, ఏంచేయాలో పార్టీయే నిర్ణయం తీసుకుంటుంది. చంద్రబాబుకి ఇచ్చినమాటకు కట్టుబడి నేను ఎవరి గురించి హద్దులు మీరి మాట్లాడను. జగన్ కాదు, చనిపోయిన రాజశేఖర్ రెడ్డి దిగొచ్చి ప్రచారం చేసినా వచ్చేఎన్నికల్లో గుడివాడలో కొడాలినాని గెలవడు. కేశినేని నాని వ్యాఖ్యలపై నేనుస్పందించను. ఆయన వైసీపీవాళ్లను గొట్టంగాళ్లు అని ఉంటారు. నాని మాటలపై సమయం వచ్చినప్పుడు స్పందిస్తాను. కేశినేని గారితో మేం కలిసిపనిచేశాము. గతంలో ఆయనకు వ్యతిరేకంగా ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడటం తప్పేనని నేను ఒప్పుకున్నాను. దాన్ని మనసులో పెట్టుకొని ఆయన ఇప్పటికీ బీసీనేతను అయిన నాపై ద్వేషంతో మాట్లాడితే ఏంచేయలేను.
టీడీపీ బాస్ చంద్రబాబు. మా బాస్ కి ఇచ్చినమాటప్రకారం నన్నుఎవరు ఏమన్నా, నేను తొందరపడి మాట్లాడను. చంద్రబాబు మాటే నాకు శిరోధార్యం. చంద్రబాబు దయవల్లే నేను ఈరోజు ఈస్థాయిలో ఉన్నాను. ఆయనిచ్చిన గౌరవంతోనే తెలుగువాళ్లు నన్నుఆదరిస్తున్నారు. అలాంటివ్యక్తి మనసునొప్పించేలా, మాపార్టీ లైన్ దాటి నేను మాట్లాడను. చంద్రబాబుగారిని ఏమైనా అంటేమాత్రం నేను ఊరుకోను. నా మాటలు, నానిమాటలు పార్టీకి, అధినాయకుడికి తెలియకుండా ఉండవు. ఎప్పుడు ఏనిర్ణయం తీసుకోవాలో వారికి బాగా తెలుసు. కేశినేని వ్యాఖ్యల్ని వ్యక్తిగతంగా తీసుకొని నేనుఎప్పుడూ పార్టీకి ఫిర్యాదుచేయలేదు. నానిగారి వ్యాఖ్యలు పార్టీకి నష్టంచేస్తే, ఏంచేయాలో పార్టీయే నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు.

చైతన్యరథం

# చంద్రబాబు సమర్థత, జగన్ అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం రాష్ట్ర విద్యుత్ రంగం

**నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి, కోవూరు మాజీ జెడ్పీటీసి సభ్యులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి**



జగన్ పాలనలో ఒక వైపు కరెంటు కోతలు - మరోవైపు బిల్లుల షాకులని, చంద్రబాబు సమర్థతకు, జగన్ అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం రాష్ట్రంలోని విద్యుత్ రంగమని చేజేర్ల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి మరియు కోవూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా కరెంటు కోతలు ఉండవు. మరెవరూ ముఖ్యమంత్రి అయినా కరెంటు కోతలు తప్పవు. 2014 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి ఈ రాష్ట్రంలో 22 మిలియన్ల విద్యుత్ లోటు ఉంది. రోజుకు 9 నుండి 12 గంటలు విద్యుత్ కోతలు ఉంటే, చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన రెండు నెలల్లోనే తన అనుభవం తో విద్యుత్ కోతలే లేకుండా చేయడమే కాకుండా రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా చేశారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తన అసమర్థత,కమిషన్ల కక్కుర్తి తో విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కరెంటు చార్జీలు పేంచక పోయినా, పెద్ద ఎత్తున పెంచారని, ప్రజలను తప్పు దోవ పట్టించిన జగన్ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రంలో కరెంటు చార్జీలు తగ్గిస్తానని హామీ ఇచ్చి, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.18093 కోట్ల భారాన్ని వేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంధన సర్దబాటు చార్జీల పేరుతో దాదాపు రూ.16 వేల కోట్లు భారం మోపితే,2014 నుండి 2019 వరకూ తెలుగుదేశం ప్రభుత్వం, ఒక్క రూపాయి కూడా ప్రజల నుండి ఇంధన సర్దుబాటు చార్జీల వసూలు చేయకుండా ప్రభుత్వ మే భరిస్తే వాటిని ఇప్పుడు వైసిపి ప్రభుత్వం యూనిట్ కు 0.27 పైసలు వంతున వసూలు చేస్తుంది. ఎప్పుడో నాలుగు సంవత్సరాల క్రితం వాడుకున్న కరెంటు కు ఇప్పుడు బిల్లులో వసూలు చేయడం విడ్డూరంగా ఉంది. ఒక యూనిట్ రూ.4.75 కి విద్యుత్ ను ఉత్పత్తి చేసే ప్రభుత్వ రంగంలోని విద్యుత్ ప్రాజెక్టు లను నిర్వీర్యం చేసి, ప్రైవేటు రంగంలో యూనిట్ రూ. 16 కొనుగోలు చేసి,వారి వద్ద నుండి కమిషన్లు తీసుకొని, ఆ భారాన్ని వినియోగదారుని పై వేస్తున్నారు. అధిక రేటుకు కరెంటు కొనుగోలు చేశామని,ఆ భారాన్ని ట్రుఅఫ చార్జీల పేరుతో వినియోగదారుని పై వేయడమే కాకుండా, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014-19 మధ్య వాడుకున్న విద్యుత్ కు కూడా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పుడు వసూలు చేస్తున్నారు. విద్యుత్ టారిఫ్ కాకుండా అదనంగా ట్రుఅఫ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రతి యూనిట్ కు అదనంగా 90 పైసలు బిల్లు లో వేస్తున్నారు. అదేవిధంగా గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కస్టమర్ ఛార్జీలు ఒక్కొక్క వినియోగ దారుని నుండి రూ.30 మాత్రమే వసూలు చేస్తే నేడు కిలోవాట్ కు రూ. 75 వంతున వసూలు చేస్తుండటం తో ఇది పేద వారికి కూడా నెలకు రూ.150 భారం మోపారు. టారిఫ్ ప్రకారం అయ్యే బిల్లు ఎంత వస్తోందో ఇవి అన్ని కలిపి అంత వస్తుంది. జగన్ పాలనలో ఒక వైపు కరెంటు కోతలు - మరోవైపు బిల్లుల షాకులుతో జనం విలవిల లాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించడం తో పాటు,విద్యుత్ కోతలు లేకుండా చూడా లని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జాన్నదుల రవికుమార్, అజిగంటి రమనయ్య, ఉయ్యూరు వేణు, సోమా గోపాల్, ఇందుపురు మురళి కృష్ణ రెడ్డి,కే గోపాల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభించాలన్న నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించాలి

**సీఎం జగన్‌కు బహిరంగ లేఖ రాసిన టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్**



జూన్ 12 నుంచి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించాలన్న నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించాలని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా పాఠశాలల పునఃప్రారంభం వాయిదా వేయాలని కోరుతున్నాం. జూన్ రెండవ వారం ముగుస్తున్నా ఇప్పటికీ అధిక ఉష్ణోగ్రత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పాఠశాలలకు విద్యార్థులు హాజరైతే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎండ వేడికి తట్టుకోలేక మీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఏసీ రూముల్లో నుంచి భయటకు రావడం లేదు. అలాంటిది చిన్న పిల్లలు పాఠశాలలకు ఎలా వస్తారు?.. ప్రభుత్వానికి స్కూళ్ల ప్రారంభం పై ఉన్న శ్రద్ధ నాడు-నేడు పనులు పూర్తి చేయడంలో ఎందుకు లేదు. మరో వైపు టీచర్లపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తోంది. రక రకాల యాప్ లు తెచ్చి వాలిపై పని భారం మోపారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే టీచర్లపై వేధింపులు సరికాదు.అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాఠశాలల పునఃప్రారంభం పది రోజులు వాయిదా వేయాలని కోరుతున్నామన్నారు.



ఆత్మకూరు మున్సిపాలిటీ తోటగేరి నందు " భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమం నిర్వ హించి తెలుగుదేశం పార్టీ మిని మేనిఫెస్టో లోని పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి.



భవిష్యత్తుకు భరోసా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు రంపచోడవరం నియోజకవర్గం ఎట్టపాక మండలం...ఎట్టపాక లో జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు యర్రా వేణుగోపాలరాయుడు,నియోజకవర్గ ఇన్ చార్జి వంతల రాజేశ్వరి,సంగం శ్రీకాంత్,శివాజి రాజు, 10 మాండల పార్టీ అధ్యక్షులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



సత్య సాయి జిల్లా రాప్తాడు కాన్స్టెన్సీ రాప్తాడు మండలం రాప్తాడు లో భవిష్యత్తు గ్యారెంటీ అనే నియోజకవర్గస్థాయి సమావేశం రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

చైతన్యరథం

# టిడిపి అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధి, మేలును ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

- డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి




డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు మన జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోని విడుదల చేసిన సంక్షేమ పథకాల పై "భవిష్యత్తు పై గ్యారంటీ నియోజకవర్గ చర్చా వేదిక" కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, బేతంచేర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఉన్నాం ఎల్లనాగయ్య , ప్యాపిలి మండలం టీడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి , డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కాటమయ్య,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ... నేడు వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేక, ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతూ, రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు గురవుతున్న విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలును సామాన్య ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మొన్న జరిగిన మహానాడు కార్యక్రమంలో నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో మహాశక్తి పథకం కింద 18ఏళ్ళు నిండిన స్త్రీకి "ఆడబిడ్డ నిధి" కింద నెలకు 1500/- రూపాయలు అందిస్తామని."తల్లికి వందనం" పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000/- రూపాయలు అందిస్తామని. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలకు టిక్కెట్టు లేని ప్రయాణం కల్పిస్తామని. నిరుద్యోగ యువతకు ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతినిరుద్యోగి యోగలం నిధి కింద నెలకు 3000 రూపాయలు. అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తాం. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్. ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను చేస్తామన్నా విషయాన్ని ప్రజలకు తెలియజేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తెచ్చుకొని నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పోలూరు వేంకటేశ్వర రెడ్డి. రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు. డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్. నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్ భట్, మద్దిలేటి రెడ్డి. పోలూరు రాఘవరెడ్డి. టిడిపి నాయకులు కాకర్ల తిరుమలేష్ చౌదరి.మాజీ ఎంపిపి వెంకట నారాయణ గౌడ్. రాంమోహన్ రెడ్డి. నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున. డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి . నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్. డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లికార్జునరెడ్డి. అడ్వకేట్ హారుణ, అడ్వకేట్ లక్ష్మిశెట్టి క్రిష్ణ ప్రసాద్ , నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు. క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు. క్లస్టర్ ఇంచార్జ్ సుదర్శన్. అంకిరెడ్డి. క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లె రమేష్, నంద్యాల జిల్లా టిడిపి బిసి కమిటీ నాయకులు జయ్యన్న, నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రైతు కమిటీ ఉపాధ్యక్షులు సత్యం. నంద్యాల జిల్లా రైతు కమిటీ కార్యదర్శి జలదుర్గం విష్ణు. డోన్ నియోజకవర్గ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు. డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి. తిమ్మయ్య యాదవ. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్టీ సెల్ కమిటీ నాయకులు రవీంద్ర నాయక్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కమిటీ నాయకులు మేకల నాగరాజు. డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత కమిటీ నాయకులు కమలాపురం రామేష్. రాంమూర్తి. జాకిర్ సర్పంచ్ రామిరెడ్డి. సర్పంచ్ రామాంజనేయులు, సర్పంచ్ నాగరాజు, కౌన్సిలర్ రామాంజనేయులు, కౌన్సిలర్ రామగోపాల్, నంద్యాల మధు ,బంకు నాగేంద్ర , ఎద్దుపెంట ఈశ్వరయ్య, గండికోట రామాంజనేయులు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ ట్రైలర్ రాముడు, ఆర్.సి.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న యనమల దివ్య



తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం, కె.ఎ మల్లవరం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు గాడి రాజబాబు ఆధ్వర్యంలో "మీ ఇంటికి మీ దివ్య" ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో తుని టిడిపి ఇన్చార్జ్ యనమల దివ్య పాల్గొన్నారు. గ్రామంలో కార్యకర్తలు, ప్రజలు, రైతులు, మహిళలు, యువత ఘన స్వాగతం పలికారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు రిలీజ్ చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోను ప్రజలకు అందచేశారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు మ్యానిఫెస్టోను చూపించి ప్రజలను మాయ మాటలతో నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పథకాన్ని కూడా సరిగ్గా అమలు చేయలేదు. పాలనలో వైయస్సార్ ప్రభుత్వం విఫలమైందని రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నిరుద్యోగం పెరిగిపోయిందని. రాష్ట్రంలో ఆడబిడ్డలకు భద్రత లేదు. వైయస్సార్ ప్రభుత్వం ప్రజల మీద అధిక భారంగా పన్నులు ద్వారా బాదుడే బాదుడు బాదుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ని మధ్యంధ్రప్రదేశ్గా మార్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసాడు. జగన్మోహన్ రెడ్డి దోచుకోవడం, దాచుకోవడం తప్పా అభివృద్ధి ఊసే లేదు. ఇసుక,మట్టి ధరలు పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చాడు. అవినీతి పెరిగిపోయింది. నిత్యావసర వస్తువులు ధరలు భారీగా పెంచాడు. షాక్ కొట్టించేలా కరెంటు ధరలు ఉన్నాయి. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. అన్నింట్లో ధరలు పెంచి సామాన్యులకు అందకుండా తినడానికి తిండి లేకుండా చేస్తున్నాడు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ కి ఓట్లు ద్వారా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. అన్ని వర్గాలు వారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నారు.

## గ్రూప్ రాజకీయాలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

- నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్



పెనుకొండ నియోజకవర్గం కేంద్రం లోని పార్టీ కార్యాలయం దగ్గర సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమం నియోజకవర్గం పరిశీలకులు నరసింహులు యాదవ్. నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గం పరిశీలకులు నరసింహులుయాదవ్ మాట్లాడుతూ నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అంతే కాకుండా నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి సైకో పాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టి మన భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోని మన రాష్ట్రాన్ని కాపాడు కోవాలని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో విడుదల చేసి తెలుగుదేశం పార్టీ మొదటి మేనిఫెస్టో పెనుకొండ నియోజకవర్గం గ్రామ గ్రామాలలోకి తీసుకొని వెళ్లి ప్రజలకు మేనిఫెస్టో గురించి వివరించాలని సూచించారు. రాబోయే 2024 ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుని రాష్ట్ర భవిష్యత్తుని కాపాడా లని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

- అరాచక పాలన అంతం చేయడానికి టిడిపి సైన్యం సిద్ధంగా ఉండాలి
- సైకో పాలన అంతం చేద్దాం
- నవ్యాంధ్ర నిర్మాణానికి చంద్రన్న సైనికులుగా పని చేద్దాం
- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవిందబాబు




నరసరావుపేటలోని కోట సెంటర్లోని జమిందార్ ఫంక్షన్ హాల్లో టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ సానుభూతిపరులు. కార్యకర్తలు. విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యవాదుల. ప్రతిపక్ష పార్టీ నాయకులు.వైసీపీ అవినీతిని ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ అరాచకపాలన సాగిస్తుంది. జగన్ రెడ్డి అరాచక పాలనను అంతం చేయడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రాజ్యాంగ బద్ధ వ్యవస్థల పైన.బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులపైన వ్యక్తిగత దూషణలు చేస్తూ.. అమాయకుల పై అక్రమ కేసులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న వైసీపీ గుండాలను 2024 ఎన్నికల్లో ఓడించి రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని కోరారు. ల్యాండ్. శాండ్. వైన్. మైన్. గంజాయి. గుట్కా, అక్రమ రేషన్ బియ్యం మాఫియ.ప్రజల నుంచి కప్పం వసూలు చేస్తూ వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజలను హింసిస్తున్నారని జగనాసుర. సామంత అవినీతి రెడ్డి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాలన అంతానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు.రాష్ట్ర ప్రజల పై.వ్యవస్థల పై సైకో లాగా పన్నుల మోత మోగిస్తున్న జగన్ రెడ్డి పాలన అంతం చేసి ప్రజానురంజక పాలన అందించగల నవ్యాంధ్ర నిర్మాణ శ్రామికుడు చంద్రబాబు నాయుడుని గెలిపించడానికి ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేయాల న్నారు.వైసీపీ మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రజల వ్యక్తిగత ఆస్తులకు.ప్రాణాలకు రక్షణ ఉండదని వైసీపీ గుండాలు రాష్ట్రాన్ని రావణ కష్టంగా మారుస్తారని వైసిపి ప్రభుత్వ అంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య గోనుగుంట్ల కోటేశ్వర రావు.వేల్పుల సింహాద్రి యాదవ్. నల్లపా టి రాము.పల్లెపు నాగేశ్వరరావు. కడి యాల రమేష్. బండారుపల్లి విశ్వేశ్వర రావు.కొట్ట కిరణ్. పులుకూరి జగ్గయ్య. పూదోట సునీల్.కడియం కోటి సుబ్బారావు.మన్నన్ షరీఫ్.మెట్టు వెంకటేశ్వర రెడ్డి.కుమ్మేత కోటి రెడ్డి.గట్టుపల్లి సత్యనారాయణ.కుంపటి రవి.అల్లంశెట్టి మోహన్రావు.అత్తులూరి సుబ్బారావు.మొహమ్మద్ రఫీ.గూడూరు శేఖర్.మానుకొండ జాహ్నవి.దాసరి ఉదయ్ శ్రీ.కదం నాగజ్యోతి.క్రోసూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌కు దాతల నుంచి విశేష స్పందన

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



నిరుపేదలకు ఉచితంగా అన్నదానం చేయాలని లక్ష్యంతో ప్రారంభించిన అన్న క్యాంటీన్‌కు దాతల నుంచి మంచి స్పందన లభిస్తుందని. వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం వేదికగా మైలవరంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు 10 క్వింటాళ్ల ధాన్యం ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామానికి చెందిన వాణిజ్య విభాగం ఎన్టీఆర్ జిల్లా నాయకులు శ్రీ ధూళిపాళ్ల రమేష్ గారు 25 వేల రూపాయలను దేవినేని ఉమా చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ...తెదేపా ప్రభుత్వ హయాంలో నిరుపేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారంగా ప్రతి మండలంలో పెద్ద ఎత్తున అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామన్నారు. కేశినేని ఫౌండేష న్ అధినేత కేశినేని శివనాథ్ చిన్ని సుమారు రెండు నెలలుగా కొండపల్లి మున్సిపాలిటీ జక్కంపూడి కాలనీ లో పెద్ద ఎత్తున మొబైల్ అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తు న్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఇటువంటి పవిత్రమైన కార్యక్రమాలలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అన్నా క్యాంటీన్ నిర్వహణకు దాతల సహకారం అభినందనీయమన్నారు. 328 రోజులుగా నిర్విరామంగా అన్న క్యాంటీన్ మైలవరంలో కొనసాగుతూ ఉంది.సేవా భావం దానగుణంతో అన్న క్యాంటీ నిర్వహణకు ముందుకు వస్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు.

# ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను వివరించండి



కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం క్యాంప్ ఆఫీస్ వద్ద రాజమండ్రిలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో గురించి పెద్దా పురం ఎమ్మెల్యే చినరాజప్ప క్యాంప్ ఆఫీస్‌లో నియోజ వర్గ పరిశీలకులు. రాష్ట్ర కార్యదర్శి వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో మేనిఫెస్టో గురించి వివరిచ డం జరిగింది. ఈనెల 10వ తేదీ నుంచి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలో ఉన్న ఆరు విషయాలను గురించి అందరికీ చెప్పాలని వెలుగుబంటి ప్రసాద్ చెప్పారు. ప్రతి ఒక్కరు టీడీపీ విజయం కోసం పోరాడి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకోవాలని మేనిఫెస్టో పేదలకు అన్ని వర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందని కొనియాడారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ చర్చా వేదికలో పాల్గొన్న తిప్పేస్వామి



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం శ్రీ యాదవ కళ్యాణమంటపం, మహానాడులో సంక్షేమ వరాలు కురిపించిన మహనేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మినీ మేనిఫెస్టోలో భాగంగా భవిష్యత్తుకు గ్యారంటీ చర్చ వేదికలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి, మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథి రెడ్డి, మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపీ ఆఫీసులో జరిగే భవిష్యత్తు కు గ్యారెంటీ చర్చవేదికకు నియోజకవర్గం నుంచి వచ్చిన టిడిపి కుటుంబ సభ్యులు మరియు ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొనడం జరిగింది.




నగరి నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారంటీ తెలుగుదేశం పార్టీ మొదటి విడత మ్యానిఫెస్టో పై చర్చ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన నగరి నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం లో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# 'మహిళాశక్తి' పథకాలు, మహిళా భద్రత భవిష్యత్తుకు బంగారు బాటలు

- తెలుగుమహిళ రాష్ట్రఅధ్యక్షురాలు శ్రీమతి వంగలపూడి అనిత



ఆవిర్భావం నుంచే తెలుగు మహిళల ఆర్థిక, సామాజిక ఉన్నతికి తెలుగుదేశం పార్టీ అనేక చర్యలు తీసుకుందని. మహిళల్ని సంబోధించే తీరునుంచి వారిని గౌరవించే వరకు స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబులు అమిత ఆదరాభి మానాలతో వ్యవహరించారని. మహిళ లకు ప్రత్యేకస్థానంకల్పించడంలో టీడీపీ ఎప్పుడూ వెనకడుగు వేయలేదని తెలుగు మహిళ రాష్ట్రఅధ్యక్షురాలు శ్రీమతి వంగలపూడి అనిత తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. "చంద్రబాబు మహానాడులో మహిళాశక్తిపేరుతో ప్రకటించిన హామీలన్నీ తెలుగింటి ఆడపడచుల్ని అన్నిరంగాల్లో ముందుండే లా ప్రోత్సహిస్తాయని చెప్పడం అతిశయోక్తికాదు. మహిళల భద్రత, భరోసా, వారి బంగారుభవిష్యత్ కు బాటలువేసేలా టీడీపీఅధినేత మహిళా శక్తిపేరుతో పథకాలు ప్రకటిం చారు. రాష్ట్రంలోని అన్నివర్గాలప్రజల భవిష్యత్ కు గ్యారంటీ ఇస్తూ, చంద్రబాబు ఇచ్చిన హామీ లపై వైసీపీనేతలు, ఆపార్టీ సోషల్ మీడియా, అవినీతిమీడియాలు కారుకూతలు కూస్తున్నాయి. సంక్షేమ పథకాలు అమలుచేయడమంటే ప్రజలచేతికి పదిపైసలు ఇచ్చి, వారి జేబులనుంచి 100పైసలు లాక్కోవడం కాదు. జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్ని చంద్రబాబు తప్పు పట్టలేదు . వాటి అమలుని, విధాన పరమైన నిర్ణయాలనే తప్పుపట్టారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తూ, ప్రజల్ని అప్పులపాలుచేస్తూ, సంక్షేమపథకాలు అమలుచేయడాన్ని తీ వ్రంగా వ్యతిరేకించారు. ప్రజలచేతికి పదిపైసలు ఇస్తూ, వారిజేబులనుంచి 100పై సలు లాక్కోవడంపై టీడీపీఅధినేత ఆగ్రహం వ్యక్తంచేశారు. చంద్రబాబుకి సంపద సృష్టించే శక్తి, ఆలోచన, దార్శనికత ఉన్నాయి. కాబట్టి ఆయన ప్రకటించిన హామీ ల అమలుపై వైసీపీనేతుల, పేటీఎమ్ బ్యాచ్ ఎలాంటిసందేహాలు పెట్టుకోనవ సరం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లెక్కకు మిక్కిలిహామీలిచ్చిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక నవరత్నాల్ని నకిలీరత్నాలుగామార్చి, ప్రజల్ని దారుణం గా వంచించాడు. అధికారంలోకి రావడానికి ఆడబిడ్డలకు మాయమాటలు చెప్పిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాకకూడా వారినివంచిస్తూ, తనపబ్బం గడుపుకుంటున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లెక్కకుమిక్కిలి హామీలిచ్చిన జగన్, ముఖ్యమంత్రి కాగానే వాటన్నింటిని చెత్తబుట్టలో పడేసి, నవరత్నాలన్నాడు. పోనీ అవైనా సక్ర మంగా అమలుచేశాడా అంటే అదీలేదు. నవరత్నాల్ని నకిలీ రత్నాలుగా మార్చాడు. సన్నబియ్యం హామీపై ప్రశ్నించినవారిని నీయమ్మ మొగుడు చెప్పాడా అని దూషించడం మొదలు అమ్మఒడి, మద్యపాననిషేధం వరకు అన్నింట్లో మహిళల కు వంచనే మిగిల్చాడు. అమ్మఒడిపై శ్రీమతి భారతి రెడ్డితో కల్లబొల్లి మాటలు చెప్పించి, అంతిమంగా మహిళల్ని వంచించిన జగన్ తీరుని తప్పుపడుతూ చంద్రబాబు 'తల్లికి వందనం' కార్యక్రమంప్రకటించారు. ధరలుపెంచి, పన్నులతో మహిళల్ని దోచుకుంటున్న జగన్ రెడ్డికి మహిళలపై జరిగే దారుణాలు కనిపించవా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దిగువ, ఎగువ మధ్యతరగతివర్గాలతోపాటు, ఉన్నత వర్గాలవారు కూడా పెరిగిన నిత్యావసరాల ధరలపై తీవ్రఆగ్రహంతో ఉన్నారు. అన్నింటికంటే ఘోరంగా జగన్ పెంచిన విద్యుత్ ఛార్జీలపై కన్నెర్రచేస్తున్నారు. ఆస్తిపన్ను, చెత్తపన్ను, కుళాయిపన్నులు వేస్తున్న జగన్మోహన్ రెడ్డి 45ఏళ్లు నిండినమహిళలకు ఇస్తా నన్న పింఛన్ హామీని తుంగలోతొక్కాడు. ఒకఇంట్లో ఎంతమంది చదువుకుంటే, అందరికీ అమ్మఒడిఅనిచెప్పి, ముఖ్యమంత్రికాగానే లేదు ఒక్కరికే ఇస్తానని నా లుక మడతేశాడు. దళితమహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగు తున్నా ముఖ్యమంత్రి ఎందుకు నోరెత్తడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ దుర్మార్గ పు పాలనలో పుస్తెలుతాకట్టుపెట్టు దుస్థితికవచ్చిన మహిళల్ని ఆదుకోవడాని కి, వారికి అండగా నేనున్నాను అనిచెప్ప డానికే చంద్రబాబు మహాలాశక్తిపేరుతో పథకాలు ప్రకటించారు. జగన్ దుర్మార్గపు పాలనలో ఆఖరికి పుస్తెలు తాకట్టుపెట్టే దుస్థితికివచ్చి, నిత్యం కన్నీళ్లతో బతుకు తున్న మహిళలకు అండగా ఉండాలనే మహిళాశక్తిపేరుతో చంద్రబాబు పథకాలు ప్రకటించారు. వాటిపై మంచిమనసున్న వ్యక్తులుగా చేత నైతె వైసీపీనేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు సలహాలు ఇవ్వాలి. అంతేగానీ నోటి కొచ్చినట్లు మాట్లాడటం ఏమిటి? మాజగనన్న..మాజగనన్న అనిఎగిరిపడిన వాళ్లకు జగన్ సభలకు వస్తున్న మహిళల్ని వేధించినతీరు కనిపించడంలేదా? కాలకృత్యాలుకూడా తీర్చుకోవడానికి వీల్లేకుండా మహిళలు ముఖ్యమంత్రి సభ ల్లో మగ్గిపోతున్నా ఏనాడూ మహిళాకమిషన్ స్పందించలేదు. నిన్న హనుమా యమ్మను వైసీపీనేత కిరాతకంగా ట్రాక్టర్ తో తొక్కించిచంపితే మహిళా కమిషన్ నిద్రపోతోందా? పాలకొల్లులో దళితులభూముల్లోని మట్టిని వైసీపీఎమ్మెల్యే దారుణంగా దోచుకుం టుంటే, దాన్నిప్రశ్నించిన మహిళల చీరలు లాగి, వారిని అనరాని మాటలన్నారు. ఈదారుణం మహిళాకమిషన్ కు కనిపించలేదా? సంబంధంలేని వాటిపై అతిగాస్పందించి కొవ్వొత్తులతో నిరసనలు తెలిపే మహిళాకమిషన్ కు మహిళలు అనుభవిస్తున్నదారుణాలు కనిపించడం లేదా? తల్లులముందు బిడ్డల్ని, బిడ్డల ముందు తల్లుల్ని వేధించడం, చంపడం, రాజధా ని మహిళల్ని పోలీసులతో కొట్టించడం ఇదేనా జగన్ అమలుచేస్తున్న మహిళా సంక్షేమం? హెూంమంత్రి తాడేపల్లి నుంచి స్క్రిప్ట్ వస్తేనే నోరుతెరుస్తుంది. ఆడవాళ్లు కూడా సాటిఆడబిడ్డల్ని పట్టించుకోకుండా దారుణంగా ప్రవర్తిస్తుంటే, బాధ్యతగల నాయకుడిగా చంద్రబాబు మహిళలకోసం మహిళాశక్తిని ప్రకటించారు. ఎన్నికల కోసం టీడీపీఎదురుచూడటంలేదు..ప్రజలే ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు ఈ ముఖ్యమంత్రిని తరిమేద్దామా అని వేయికళ్లతోఎదురుచూస్తున్నారు. 151 మంది సంతోషంగా ఉంటే, ప్రజలంతా సంతోషంగా ఉన్నట్టుకాదు. సోషల్ మీడియాలో మమ్మల్ని ఉద్దేశించి దుష్ప్రచారంచేసేవారి లెక్కలన్నీ తేలుస్తాం. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పే.టీ.ఎమ్ బ్యాచ్ కు మక్కలువూవిస్తాం." అని అనిత హెచ్చరించారు.

# వివేకాహత్య వెనుక విస్తారమైన కుట్ర

- ముఖ్యమంత్రి ఎంతకాలం మౌనం వహిస్తారు
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



వివేకానందరెడ్డి హత్యకేసుకి సంబంధించి ముఖ్యమంత్రి అడుగడుగునా అబద్ధాలు చెబుతున్నారంటూ వివేకానందరెడ్డి హత్యకేసుతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఏం సంబంధమో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటుచేసిన వర్ల మాట్లాడుతూ... ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు అబద్ధాలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక కూడా అబద్ధాలపరంపర కొనసాగిస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎందుకిలా చేస్తున్నారని ఎవరైనా ఆలోచిస్తే, వివేకాను చంపిన వ్యక్తులు ముఖ్యమంత్రికి అత్యంత ఆప్తులని స్పష్టమవుతోంది. వారిని రక్షించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పడని తంటాలు లేవు. ఎక్కని మెట్లులేవు, మొక్కని దేవుడు లేడు. సీబీఐ 2023, మే 26 వ తేదిన హైకోర్ట్ లో దాఖలుచేసిన పిటిషన్ లో వివేకాహత్య గురించి జగన్మోహన్ రెడ్డికి ముందే తెలుసునని, ఈ హత్యవెనుక విస్తారమైన కుట్రదాగి ఉందని చెప్పింది. సీబీఐ పిటిషన్ లోని అంశాలపై ముఖ్యమంత్రి ఇంకా ఎంతకాలం మౌనంగా ఉంటారని ప్రశ్నించారు. ఇప్పటికీ ముఖ్యమంత్రి తనకేం తెలియదన్నట్లు బుకాయిస్తారు. సీబీఐ చెప్పిన విశాలమైన కుట్ర ఏమిటో, వివేకాహత్య ఎందుకు జరిగిందో, దానివెనక ఎవరున్నారో తెలుసుకోవడానికి 5కోట్ల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వివేకాహత్యతో మీకు ఎలాంటి సంబంధంలేదని చెప్పగలరా? వివేకా హత్యకేసులో వేళ్లన్నీ మీ వైపు, మీ శ్రీమతివైపే చూపిస్తున్నాయి. ఇప్పటికైనా మీరు పెదవి విప్పి భావితరాలకు ఆదర్శంగా నిలవండి. వివేకాహత్యలో మీ ప్రమేయాన్ని సీబీఐ కోర్టు చెప్పాక కూడా మీరు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడం నైతిక విలువలకు తిలోదకాలు ఇవ్వడం కాదా. వివేకాహత్య కేసులో సీబీఐ విచారణపై ప్రజలు పెదవివిరుస్తున్నారు. ఈ కేసు విచారణను కడపలోని సబ్ ఇన్ స్పెక్టర్ కు అప్పగించి ఉంటే, నిందితులంతా ఈపాటికే ఊచలు లెక్కపెడుతుండేవారు అని చెప్పుకుంటున్నారు. అవినాశ్ రెడ్డికి యాంటిసిపేటరీ బెయిల్ వస్తే పండగ చేసుకుంటారా? బెయిల్ వస్తే నిర్దోషులు అవుతారా? బాణసంచాకాల్చి స్వీట్లు తినిపించుకుంటారా? 11 కేసుల్లో మీరు బెయిల్ పై ఉన్నారు ముఖ్యమంత్రిగారు, వాటిలో మీకు బెయిల్ వస్తే మీరు నిర్దోషి అవుతారా? అనే ప్రశ్నలు సంధించారు.